# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 229 | గురువారం 29 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# రాష్ట్రంలో మరో ఎన్నికల సమరం

## మార్చి 28న పోలింగ్..

## ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు




*లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ తెలంగాణ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పాలమూరులో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలయ్యింది. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అవకాశాల కోసం ఎదురుచూస్తున్న జిల్లా నేతలు ఎమ్మెల్సీ పదవీ కోసం పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు తాజా మాజీలు ఉవ్విళ్లూరుతున్నారు. మహబూబ్?నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది.*

-3లో



## బండి సంజయ్ యాత్రలో

# ఉద్రిక్తత...

- బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి...
- మీరు అవసరం లేదంటూ పోలీసులపై సంజయ్ ఆగ్రహం
- ముల్కనూరు బయలుదేరుతుండగా వంగరలో కోడిగుడ్ల దాడి
- బండి సంజయ్ కాన్వాయ్‌లోని మీడియా కాన్వాయ్‌పై పడిన కోడిగుడ్లు
- దాడి చేసినా పట్టించుకోవడం లేదని, తనకు పోలీస్ సెక్యూరిటీ అవసరం లేదని సంజయ్ ఆగ్రహం

వరంగల్

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండి సంజయ్‌లో వరంగల్ పర్యటన సంద్భంగా ఆయన కాన్వాయ్‌పై కొందరు వ్యక్తులు కోడి గుడ్లతో దాడి చేశారు. దీంతో, బీజేపీ కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. వివరాల ప్రకారం.. బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో భాగంగా నేడు వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో భీమదేవరపల్లి మండలంలోని వంగర వద్దకు చేరుకోగానే సంజయ్ కాన్వాయ్‌పై గుర్తు తెలియని వ్యక్తులు గుడ్లతో దాడికి చేశారు. కాగా, ఈ దాడులకు పాల్పడిందని కాంగ్రెస్ కార్యకర్తలేనని బండి సంజయ్, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇక, గుడ్ల దాడి నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు భారీ సంఖ్యలో అక్కడికిచ చేరుకున్నారు. గుడ్లు విసిరిన వారి గుర్తించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో బుధవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. -మిగతా3లో

## ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్..

# రేడియల్ రోడ్లు



- ఆమ్రపాలికి సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టే యోచనలో ప్రభుత్వం
- రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకురావాలి
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్
- హెచ్ఎండీఏ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్

అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్ల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టే యోచనలో ఉంది తెలంగాణ సర్కార్. సీబీఐ లేదా అదేస్థాయి సంస్థలతో విచారణ చేయించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎండీఏ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి.. -మిగతా3లో

## తెలంగాణకు మరోసారి

# ప్రధాని మోదీ




- రెండు రోజులు ఇక్కడే.. 4, 5 తేదీలలో తెలంగాణకు మోడీ
- మార్చి నాలుగో తేదీన అదిలాబాద్, మార్చి ఐదో తేదీన సంగారెడ్డి జిల్లాల్లో పర్యటన
- లోక్ సభ ఎన్నికలకు ముందు మోదీ వస్తుండడం ప్రాధాన్యం

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రాబోతున్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందు మోదీ వస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ మార్చి 4వ తేదీన.. అదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. మార్చి 5న సంగారెడ్డి జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మోదీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అంతేకాకుండా, మోదీ కొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొనడానికి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని మోదీ జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. -మిగతా3లో

# నేను రాజీనామా చేయలేదు

**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో తలెత్తిన రాజకీయ సంక్షోభం, ముఖ్యమంత్రి రాజీనామా చేయనున్నారనే వార్తలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. తాను సీఎం పదవికి రాజీనామా చేయడం లేదన్నారు. తనను ఎవరూ రాజీనామా చేయమని అడగలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ ఉందని, ఎవరికైనా అనుమానం ఉంటే సభలోనే ఓటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. తాను రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గుతుందని వెల్లడించారు. తాను ఒక యోధుడినని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఐదేళ్ల పాటు పరిపాలన కొనసాగిస్తుందని తేల్చి చెప్పారు. "నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయంలో క్లారిటీ ఇస్తున్నాను. నేను రాజీనామా చేయలేదు. నేనో యోధుడిని. ఈ బడ్జెట్ సెషన్‌లో కచ్చితంగా మా బలాన్ని నిరూపించుకుంటాం. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది" సుఖ్వీందర్ సింగ్ సుఖు, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి ఇప్పటికే ఇద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలు హిమాచల్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాల్ని పరిశీలిస్తున్నారు. డీకే శివ కుమార్‌తో పాటు భూపిందర్ సింగ్ హుడాని పరిశీలకులుగా హైకమాండ్ నియమించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను ఆరా తీస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీ అభ్యర్థికి క్రాస్ ఓటింగ్ వేశారు. ఇదే అక్కడి రాజకీయాల్ని ఒక్కసారిగా మలుపు తిప్పింది. దాదాపు ఏడాది క్రితంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుప్ప కూల్చేందుకు కుట్ర జరుగుతోందని ఆ పార్టీ తీవ్రంగా ఆరోపిస్తోంది. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం లేదని, అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించారని చెబుతోంది బీజేపీ. ఇక క్రాస్ ఓటింగ్‌కి పాల్పడిన వాళ్లంతా బీజేపీలో చేరుతున్నారన్న



వాదనలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. ఓ ఎమ్మెల్యే రవి ఠాకూర్‌ని మీడియా ప్రశ్నించింది. ఏ పార్టీలోకి వెళ్తారని అని అడగ్గా..బీజేపీ అని చాలా గట్టిగా సమాధానమిచ్చారు. ఫలితంగా మిగతా ఎమ్మెల్యేలూ ఇదే విధంగా బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల్లో కచ్చితంగా గెలుసామని భావించిన కాంగ్రెస్‌కి షాక్ తగిలింది. కాంగ్రెస్ తరపున అభిషేక్ మను సింఘ్వీ పోటీ చేయగా..బీజేపీ తరపున హర్ష్ మహాజన్ బరిలోకి దిగి విజయం సాధించారు. ఇద్దరికీ 34 ఓట్లు వచ్చాయి. ఆ తరవాతే కాంగ్రెస్‌కి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీ అభ్యర్థికి మద్దతునిచ్చారు. అలా హర్ష్ మహాజన్ విజయం సాధించారు.

**పార్టీ దూతలుగా డీకే, భూపిందర్**

హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఆరుగురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతివ్వడం, మంత్రివర్గం నుంచి రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయడంతో ఉలిక్కిపడిన కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే నష్టనివారణ చర్యలకు దిగింది. సీఎం పనితీరుతో అసంతృప్తిగా ఉన్నట్టు చెబుతున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో చర్చించేందుకు సీనియర్ నేతలు భూపిందర్ సింగ్ హుడా, డీకే శివకుమార్‌లను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నియమించారు. ఈ ఇద్దరు ప్రతినిధులు బుధవారం సిమ్లా చేరుకుని కాంగ్రెస్ ప్రభుత్వంలో తలెత్తిన సంక్షోభ పరిస్థితిని అంచనా వేయనున్నారు.


# 'ఒంటెలను ఇవ్వండి'.. పోలీసులకు జడ్జి ఆదేశం!

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఓ వింత ఉదంతం చోటుచేసుకుంది. హైకోర్టును ఆశ్రయించిన ఓ వ్యక్తి తమ 22 ఒంటెలను పోలీసుల నుంచి తిరిగి ఇప్పించాలని అభ్యర్థించాడు. దీనిపై స్పందించిన కోర్టు.. లిసాడి గేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నుండి సమాధానం కోరింది. ఈ కేసు రాబోయే మార్చి లో విచారణకు రానుంది. ఈ కేసు 2019 నుంచి నడుస్తోంది. ఆ ఏడాది ఆగస్టు లో ఈద్ సందర్భంగా ఒంటెలను బలి ఇవ్వడాన్ని పోలీసు యంత్రాంగం నిషేధించింది. ఈ నేపథ్యంలో మీరట్‌లోని మహ్మద్ అనాస్‌కు చెందిన 22 ఒంటెలను లిసాడి గేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంతకాలమైనా ఆ ఒంటెలను పోలీసులు తిరిగి ఇవ్వకపోవడంతో అనాస్ 2022లో హైకోర్టును ఆశ్రయించాడు. తన ఒంటెలను తిరిగి ఇప్పించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం 2023, జనవరి 12న ఒంటెలను అతనికి తిరిగి ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిందని, అయితే పోలీసులు కోర్టు ఆదేశాలను పాటించలేదని అనాస్ తరపు న్యాయవాది షామ్స్-ఉ-జమాన్ మీడియాకు తెలిపాడు. ఇప్పుడు ఈ ఉదంతంపై తాజాగా మరో పిటిషన్ దాఖలైంది.



ఈ కేసు మార్చి 18న కోర్టులో విచారణకు రానుంది. ఈ విషయమై సిటీ మేజిస్ట్రేట్ మాట్లాడుతూ అనాస్‌కు చెందిన 22 ఒంటెలను పోలీసులు తిరిగి అతని ఇవ్వని విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అందుకే లిసాడి గేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నుంచి దీనికి తక్షణం సమాధానం కోరామన్నారు.

## డాన్స్‌తో ట్రాఫిక్ కంట్రోల్



మనిషన్నాక ఏదోఒక అభిరుచి ఉంటుంది. కొందరికి సింగర్ కావాలని, మరికొందరికి యాక్టర్ కావాలనివుంటుంది. అలాగే రచయిత కావాలని, క్రీడాకారులు కావాలని కూడా కొందరు కోరుకుంటారు. అయితే కొంతమంది తమ అభిరుచిని వదిలి వేరే పని చేయాల్సి వస్తుంది. అలాంటివారు వారి అభిరుచిని వదులుకోలేరు. ఒక ట్రాఫిక్ పోలీస్ విషయంలో ఇదే కనిపించింది. అతనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఈ వీడియోలో సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్ రోడ్డుపై ట్రాఫిక్‌ను నియంత్రించడాన్ని గమనించవచ్చు. అయితే అతను డ్యాన్స్ చేస్తూ, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడాన్ని చూడవచ్చు. ఒకసారి మూన్‌వాక్‌తో, మరోమారు స్టెప్పులు వేస్తూ.. వాహనాలకు సిగ్నల్ ఇస్తూ కనిపిస్తున్నాడు. ఈ వీడియోను సోషల్ మీడియాలో విపరీతంగా లైక్ చేస్తున్నారు. ఈ వీడియోను నాగాలాండ్ ప్రభుత్వ పర్యాటక, ఉన్నత విద్యా శాఖ మంత్రి టెమ్‌జిన్ ఇమ్నా అలోంగ్ మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో షేర్ చేశారు. ఈ వీడియోను ఇప్పటివరకూ 51 వేల మందికి పైగా నెటిజన్లు వీక్షించారు. వీడియోను చూసిన ఒక యూజర్ కామెంట్ బాక్స్‌లో.. 'మా సింగం సార్.. ఇండోర్ నుండి వచ్చారు. నేను ఆయనను చూసేందుకు హైకోర్టు స్క్వేర్‌కి వెళుంటాను' అని రాశారు. మరొక యూజర్ 'సూపర్'అని రాశారు.

## బాలరాముని చిత్రపటాలకు ఆదరణ..

# కోట్లలో వ్యాపారం!

అయోధ్యలో బాలరాముడు కొలువైనది మొదలు ఆ ప్రాంతపు తీరు తెన్నులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు అయోధ్య ఆర్థిక వ్యవస్థ ఊహించనంత ఎత్తుకు ఎదిగింది. అయోధ్యకు ప్రతిరోజూ రెండు నుండి మూడు లక్షల మంది రామభక్తులు తరలివస్తున్నారు. అయోధ్యకు వస్తున్నవారంతా ఎంతో ఉత్సాహంతో శ్రీరామునికి సంబంధించిన వస్తువులను కొనుగులు చేస్తున్నారు. రామాలయంలో దర్శనం ముగించుకున్నాక భక్తులు శ్రీరాముని చిత్రపటాలను కొనుగోలు చేసేందుకు షాపింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య మార్కెట్‌లో చిన్న సైజు శ్రీరాముని చిత్రపటం నుంచి పెద్ద సైజు చిత్రపటం వరకూ అన్నీ విరివిగా అమ్ముడవుతున్నాయి. అలాగే రామాలయం నమూనా చిత్రం, కీ చైన్, స్టిక్కర్, మాగ్నెట్ స్టాండ్, లాకెట్, బాలరాముని చిత్రాన్ని ముద్రించిన జెండాతో సహా 20 నుండి 30 రకాల వస్తువులను భక్తులు కొనుగోలు చేస్తున్నారు. అయోధ్యకు చెందిన వ్యాపారి అశ్వనీ గుప్తా మాట్లాడుతూ, రాముని చిత్రాలను భక్తులు ఉత్సాహంగా కొనుగోలు చేస్తున్నారని



చెప్పారు. ఇది తమ వ్యాపారస్థాయిని విపరీతంగా పెంచుతున్నదన్నారు. ఫలితంగా చాలామందికి ఉపాధి కూడా లభిస్తున్నదన్నారు. అయోధ్యలో భక్తుల రద్దీ పెరగడంతో ఇక్కడి వ్యాపారాలు కూడా బాగా సాగుతున్నాయి. ముఖ్యంగా బాలరాముని చిత్రాలకు గిరాకీ అనూహ్యంగా పెరిగింది. కోట్ల రూపాయల మేరకు బాలరాముని చిత్రాల వ్యాపారం సాగుతోంది.

## రాజీవ్ హత్య కేసులో విడుదలైన దోషి సంతాన్ మృతి!

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో అకాల విడుదలకు అనుమతి పొందిన ఏడుగురు జీవిత ఖైదీలలో ఒకరైన సంతాన్(55) నేడు (బుధవారం) చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కన్నుమూశాడు. సంతాన్ అలియాస్ సుతేంతిరరాజా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో



జనవరిలో ఆసుపత్రిలో చేరాడు. క్రిప్టోజెనిక్ సిర్రోసిస్‌తో బాధపడుతున్న సంతాన్.. రాజీవ్ గాంధీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని హెపటాలజీ (లివర్) ఐసీయూ విభాగంలొ చికిత్స పొందుతున్నాడు. అతనికి సోకిన కాలేయ వ్యాధి కారణంగా ఊపిరి ఆడకపోవడం, పొత్తికడుపులో ద్రవం ఏర్పడటం, అవయవాలు వాపు మొదలైన అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. సంతాన్ ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని హాస్పిటల్ డీన్ డాక్టర్ ఇ థెరానీరాజన్ ఇటీవల మీడియాకు తెలిపారు. 2022, నవంబరు 11న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సంతాన్‌కి విధించిన మరణశిక్ష యావజ్జీవ కారాగార శిక్షగా మారింది. సంతాన్‌తో పాటు మరో ఐదుగురు దోషులైన నళినీ శ్రీహరన్, శ్రీహరన్, రాబర్ట్ పాయస్, జయకుమార్, రవిచంద్రన్‌లు 32 ఏళ్లకు పైగా జైలు జీవితం గడిపిన తర్వాత వివిధ జైళ్ల నుండి విడుదలయ్యారు.

## వినూత్న నిరసనకు దిగిన మణిపుర్ పోలీసులు, ఏం జరిగిందంటే..



**ఇంఫాల్:** మణిపుర్‌లో ఓ పోలీసాధికారి కిడ్నాప్ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఏఎస్పీ స్థాయి అధికారి నివాసంపై దాడి జరిపి.. ఆయన్ని, ఆయన సిబ్బందిని గుర్తు తెలియని ఆగంతకులు అపహరించుకుని పోయారు. ఈ ఘటనను ఖండిస్తూ.. ఆ అధికారికి సంఘీభావంగా పోలీసు కమాండోలు వినూత్న నిరసనకు దిగారు. బుధవారం ఉదయం కొద్దిసేపు ఆయుధాలను విడిచిపెట్టి విధులకు హాజరయ్యారు. అయితే.. ఏఎస్పీ అపహరణకు గురయ్యారనే సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆయన్ను విడిపించినట్లు మణిపుర్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం పశ్చిమ ఇంఫాల్‌లోని అదనపు ఎస్పీ అమిత్‌సింగ్ ఇంటిపై సుమారు 200 మంది సాయుధులు దాడి చేశారు. ఆయనతోపాటు మరొకరిని అపహరించుకుపోయారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అంతకుముందు వాహనం దొంగిలించారనే ఆరోపణలతో అరంబై టెంగోల్ గ్రూప్‌నకు చెందిన ఆరుగురు వ్యక్తులను ఏఎస్పీ అమిత్ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన ఆ వర్గం వాళ్లే.. విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరిస్థితులు అదుపులో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. ఈ ఘటన నేపథ్యంలో శాంతి భద్రతలు అదుపు తప్పకుండా ఆ రాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది. మెయితీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించాలని కిందటి ఏడాది మార్చి 27న కేంద్ర గిరిజన శాఖకు హైకోర్టు ప్రతిపాదన చేసింది. అయితే, వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దంటూ నాగా, కుకీజొమీ తెగలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో.. మణిపూర్‌లో ఘర్షణలు.. హింస చెలరేగాయి. అయితే.. రాష్ట్రంలో కుకీలు, మెయితీల మధ్య వైరానికి కారణమైన పేరాను మణిపుర్ హైకోర్టు తాజాగా తొలగించింది.

## లిక్కర్ కేసు: కవిత కేసు విచారణ మళ్లీ వాయిదా

**ఢిల్లీ:** లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈడీ తనకు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా.. తగినంత సమయం లేకపోవడంతో మరో



తేదీన విచారిస్తామని కోర్టు తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ తనకు జారీ చేసిన సమన్లు రద్దు చేయాలని.. తనపై ఎలాంటి బలవంతపు (అరెస్ట్ లాంటి) చర్యలు ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆమె పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఇవాళ విచారణ జరపాల్సి ఉంది. అయితే తగినంత టైం లేకపోవడంతో.. వచ్చే నెల 13వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులపై ఎమ్మెల్సీ కవిత కిందటి ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒక మహిళను విచారించేందుకు ఈడీ కార్యాలయానికి పిలవడంపై ఆమె పిటిషన్ దాఖలు చేశారు. తమకు ఇచ్చిన నోటీసుల్లో ఇతరులతో కలిపి విచారిస్తామని చెప్పారని.. కానీ అలా చేయలేదని కవిత పేర్కొన్నారు. .. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే మొబైల్ ఫోన్లు సీజ్‌చేశారని కోర్టు దృష్టికి కవిత తీసుకెళ్లారు. సీఆర్పీసీ సెక్షన్ 160 ప్రకారం ఓ మహిళను ఆమె ఇంటికి వెళ్లి మాత్రమే విచారించాల్సి ఉన్నా.. ఈడీ కార్యాలయానికి పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సుప్రీం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. విచారణ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది.

**విడివిడిగానే..**

ఇక దర్యాప్తు సంస్థలు మహిళలను ఇంట్లోనే విచారించాలనే అంశంపై కవిత దాఖలు చేసిన పిటిషన్ గత విచారణలో.. పిటిషనర్ అభ్యర్థనను బెంచ్ తోసిపుచ్చింది. తన పిటిషన్‌కు నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులను ఆమె జత చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూడు వేర్వేరు కేసులని.. కలిపి విచారణ చేయడం సరికాదని.. కాబట్టి విడిగానే విచారణ జరుపుతామని ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.

## అఖిలేష్ యాదవ్‌కు సీబీఐ నోటీసులు

**లక్నో:** యూపీ ప్రతిపక్ష నేత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌కు సీబీఐ నోటీసులు జారీ చేసింది. యూపీ అక్రమ మైనింగ్ కేసులో రేపు విచారణకు తమ ఎదుట హాజరు రావాలని నోటీసుల్లో పేర్కొంది. మైనింగ్‌లకు సంబంధించి ఈ-టెండర్లలో ఉల్లంఘనలు జరిగాయన్న ఆరోపణలపై.. అలహాబాద్ హైకోర్టు




ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే..సీఆర్పీసీ సెక్షన్ 160 కింద ఢిల్లీలోని తమ కార్యాలయానికి రావాలంటూ సీబీఐ నోటీసుల్లో కోరింది. మైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం ఉన్నప్పటికీ.. 2012-16 సమయంలో అఖిలేష్ ముఖ్యమంత్రిగా ఉండగా ప్రభుత్వాధికారులు అడ్డగోలుగా అక్రమ గనులకు అనుమతులు మంజూరు చేశారని.. చట్టవిరుద్ధంగా లైసెన్లను రెన్యువల్ చేశారనే అభియోగాలు ఉన్నాయి.

## మరో 26/11కు కుట్ర... భగ్నం చేసిన పోలీసులు!

**అహ్మదాబాద్:** ముంబై తరహా దాడులకు మరోసారి జరిగిన ప్రయత్నాన్ని గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్(ఏటీఎస్) పోలీసులు భగ్నం చేశారు. నలుగురు ఇరాన్ జాతీయులతో గుజరాత్ తీరానికి వస్తున్న ఇరాన్ బోటును సముద్రం మధ్యలోనే అడ్డుకుని అందులోని నలుగురు ఇరాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు



అరేబియా సముద్రంలోని అంతర్జాతీయ సముద్ర జలాల సరిహద్దు వద్ద నిర్వహించిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. బోటులో ఉన్నవారి వద్ద నుంచి సుమారు రూ.3300 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్‌లో చరస్(హాషీష్ ఆయిల్)సహా ఇతర మాదక ద్రవ్యాలున్నాయి. భారత నేవీ, నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్(ఏటీఎస్) సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి.

# బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత..

-మొదటి పేజీ తరువాయి

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఆయన కాన్వాయ్‌పై కోడిగుడ్లతో దాడి చేశారు. వంగరలో దివంగత పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించిన అనంతరం ఆయన ముల్కనూరు బయలుదేరారు. ఈ సమయంలో ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. నిన్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోనూ ప్రజాహిత యాత్రను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు.

**పోలీసులను వెళ్లిపోమన్న బండి సంజయ్**

తమపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు నిమిత్తమాత్రంగా ఉండిపోయారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి... దాడి చేస్తే మీరు చూడటం తప్ప ఏమీ చేయడం లేదు... మీరు (పోలీసులు) నాకు అవసరం లేదు... మీరు వెళ్లిపోండి... మాకు రక్షణ ఇవ్వడం లేదు... కానీ పాపం కానిస్టేబుళ్లు ఎండలో ఇబ్బంది పడుతున్నారు... మాకు మీ రక్షణ అవసరం లేదు' అని పోలీసు అధికారులతో బండి సంజయ్ చెప్పారు. పోలీసుల సమక్షంలో గుడ్లతో దాడి జరిగితే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 'నాకు మీ



భద్రత అక్కరలేదు... పోలీసులు నాతో రావొద్దు... మా కార్యకర్తలు చూసుకుంటారు' అని చెప్పారు. మీ సెక్యూరిటీ మాకు అవసరమే లేదంటూ అక్కడి నుంచి ఆయన వెళ్లిపోయారు.

**పొన్నం ఆదేశాల మేరకేనని ఆరోపణ**

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకే కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

# తెలంగాణకు మరోసారి ప్రధాని మోదీ..

-మొదటి పేజీ తరువాయి

అనంతరం సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నట్టు సమాచారం. మరోవైపు మార్చి 4న తెలంగాణలో జరగాల్సిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన రద్దు అయింది. మార్చి 4న ఉదయం పదిన్నర నుంచి 11 గంటల వరకు ఆదిలాబాద్‌లో కొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంఖుస్థాపన చేస్తారు. మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభోత్సవం చేస్తారు. 11.15 గంటల నుంచి 12 గంటల వరకు ఆదిలాబాద్ లోనే బహిరంగ సమావేశంలో పాల్గొంటారు. అదే రోజు రాత్రికల్లా హైదరాబాద్ చేరుకొని హైదరాబాద్ రాజ్ భవన్‌లో బస చేస్తారు. ఈలోపు బీజేపీ నాయకులతో సమావేశాలు ఉంటాయి.మార్చి 5న సంగారెడ్డిలో పర్యటన ఉండనుంది. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ నుంచి బయలుదేరి ఉదయం 10.45 నుంచి 11.15 వరకు



వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం ఉదయం 11.30 నుంచి 12.15 వరకు సంగారెడ్డిలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. దాంతో ప్రధాని పర్యటన తెలంగాణలో ముగుస్తుంది. అనంతరం ప్రధాని ఒడిషా వెళ్లనున్నట్లు తెలిసింది.

షెడ్యూల్ ఇలా..

- నాలుగో తేదీన ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఆదిలాబాద్‌లో పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మోదీ
- 11.15 గంటల నుండి 12 గంటల వరకు పబ్లిక్ మీటింగ్
- రాత్రి హైదరాబాద్ రాజ్ భవన్‌లో బస చేస్తారు.
- ఐదో తేదీన సంగారెడ్డిలో పర్యటన
- ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలుదేరనున్న మోదీ ఉదయం 10:45 నుండి 11:15 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 11:30 నుండి 12:15 వరకు బీజేపీ బహిరంగ సభ
- తెలంగాణ పర్యటన తర్వాత ఒడిషా వెళ్లనున్న ప్రధాని మోదీ

# 10.80 లక్షల కుటుంబాలకు మాత్రమే లబ్ధి

**అర్హతలున్నా..కేవలం రేషన్ కార్డులు లేని కారణంగా దాదాపు 18 లక్షల కుటుంబాలు ఈ పథకాలకు దూరం**

**మహానగరంలో దారిద్ర్యరేఖకు దిగువనగల దాదాపు 38 శాతం పైగా కుటుంబాలకు మాత్రమే**

**బీపీఎల్ కుటుంబాలు 28 లక్షలపైనే..**

హైదరాబాద్: ఆహార భద్రత (రేషన్) కార్డుతో మెలిక పెట్టడంతో గ్రేటర్‌లో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారుల సంఖ్య తగ్గింది. అర్హతలున్నా..కేవలం రేషన్ కార్డులు లేని కారణంగా దాదాపు 18 లక్షల కుటుంబాలు ఈ పథకాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై లబ్ధిదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మహానగరంలో దారిద్ర్యరేఖకు దిగువనగల దాదాపు 38 శాతం పైగా కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్, జీరో విద్యుత్ బిల్లు లబ్ధి చేకూరనుంది. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రూ. 500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు ప్రారంభించారు. ప్రభు త్వం రెండు పథకాల వర్తింపునకు రేషన్‌కార్డులు కలిగిన కుటుంబాలను మాతమే అర్హులుగా గుర్తించింది. అయితే..నగర పరిధిలో సగానికి పైగా నిరుపేద కుటుంబాలకు రేషరీన్ కార్డులు లేవు. గత పదేళ్లలో అనేక కుటుంబాల్లోని సభ్యులు వివాహాలతో వేరుపడగా, మరోవైపు కొత్త రేషన్ కార్డుల మంజూరు మొక్కుబడికి పరిమితమైంది. దీంతో రేషన్ కార్డులు లేని కుటుంబాల సంఖ్య బాగా పెరిగింది.

**బీపీఎల్ కుటుంబాలు 28 లక్షలపైనే..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సుమారు 48 లక్షలకుపైగా కుటుంబాలు ఉండగా..అందులో దారిద్ర్యరేఖకు దిగవన గల కుటంబాలు 28 లక్షలకుపైగా ఉన్నాయి. అందులో తెల్లరేషన్ కార్డులు కలిగిన కుటుంబాలు 17.21 లక్షల వరకు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇతర



జిల్లాల తెల్ల రేషర్షీన్ కార్డులు కలిగిన కుటుంబాలు మరో ఐదు లక్షలకు పైగా ఇక్కడే నివసిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరో ఆరు లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు. అందులో ఇటీవల జరిగిన ప్రజా పాలనలో సుమారు 5.73 లక్షల కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. వాస్తవంగా గత పదేళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నగర పరిధిలో కేవలం 1.27 లక్షల కొత్త రేషన్ కార్డులు మాత్రమే మంజూరు చేసింది. పెళ్లిళ్లయి కొత్తగా ఏర్పాటైన చాలా కుటుంబాలకు రేషర్షీన్ కార్డులు లేవు. అలాంటి కుటుంబాలు సుమారు 10 లక్షల వరకు ఉండవచ్చని అంచనా. అందులో సగం కుటుంబాల వరకు కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం.

**10.80 లక్షల కనెక్షన్లకే వర్తింపు**

మహానగర పరిధిలో సుమారు 10.80 లక్షల గ్యాస్, విద్యుత్ కనెక్షన్లకు మాత్రమే పథకాలు వర్తించనున్నాయి. అధికారికంగా గృహోపయోగ వంట గ్యాస్ కనెక్షన్లు కలిగిన కుటుంబాలు సుమారు 30 లక్షల వరకు ఉండగా, మరో పది లక్షల అనధికార కనెక్షన్లు ఉన్నట్లు అంచనా. అదేవిధంగా గృహోపయోగ విద్యుత్ కనెక్షన్లు సుమారు 48.03 లక్షలకు పైగా ఉండగా, అందులో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే కుటుంబాలు సుమా రు 30 లక్షలకుపైగా ఉన్నట్లు అధికారుల అంచనా. ప్రజాపాలన సందర్భంగా దాదాపు 19.80 లక్షల వరకు కుటుంబాలు సబ్సిడీ వంటగ్యాస్, ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ వీటికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తప్పనిసరి చేయడంతో అందులో సుమారు 10.80 లక్షల కుటుంబాలు మాత్ర మే అర్హత సాధించాయి. దీంతో మిగతా కు టుంబాల పరిస్థితి ప్రశ్నార్థకంగా తయారైంది.

# పదవులు, అధికారం శాశ్వతంకాదు..

**ఖమ్మం జిల్లా:** ప్రజలందరి దీవెనలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణం పాలేరు ప్రజలు పెట్టిన భిక్షని.. పదవులు, అధికారం శాశ్వతంకాదని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం తిరుమలాయ పాలెం మండలం, మాదిరిపురంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వచ్చిన 11 నెలల్లోనే ఎంపీ అయ్యానని, పదవి ఉన్నా.. లేకపోయినా ప్రజలు తనను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని అన్నారు. హాస్టల్ మాత్రమే ఉండి క్లాస్ రూమ్‌లు లేకపోవడంతో రూ. 5 కోట్లతో పాఠశాల ఏర్పాటు చేశామని, అధికారంలోకి వచ్చిన 80 రోజుల్లో ప్రభుత్వం ఏం చేస్తుందో మీరు చూస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు పథకంలో ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారన్నారు. మరో రెండు పథాకలు అమలు చేస్తున్నామని, 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే ఎంత కష్టం అయినా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చునని మంత్రి పొంగులేటి అన్నారు. రూ. 500 లకే గ్యాస్ ఇస్తున్నామని, అర్హులైన వారందరికీ ఇస్తామని స్పష్టం చేశారు. ధరణి పేరుతో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ధరణిలో ఇచ్చిన అప్లికేషన్‌లు వెనక్కి పంపించారన్నారు. ధరణిలో వచ్చిన రెండు లక్షల నలభై ఐదు వేల అప్లికేషన్‌లను పరిష్కరిస్తామని, తెల్ల రేషన్ కార్డులను త్వరలోనే ఇస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని చెప్పి వందల్లో మాత్రమే కేసీఆర్ ఇచ్చారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు రూ. 2500 త్వరలోనే ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మొన్నటి వరకు అధికారంలో ఉన్నవారు రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసారని, గత పాలకులు ప్రాజెక్టులను చిత్త శుద్ధితో కట్టామని చెపుతున్నారు తప్ప చేసిన తప్పులు ఒప్పుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే పనిలో ఉన్నామని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

# తెలంగాణలో మరో ఎన్నికల సమరం

లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ తెలంగాణ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పాలమూరులో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలయ్యింది. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అవకాశాల కోసం ఎదురుచూస్తున్న జిల్లా నేతలు ఎమ్మెల్సీ పదవీ కోసం పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు తాజా మాజీలు ఉవ్విళ్లూరుతున్నారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఉప ఎన్నిక నిర్వహణ కోసం మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇక నామినేషన్ల దాఖలుకు మార్చి 11వ తేదిగా నిర్ణయించారు. పరిశీలన అనంతరం మార్చి 14తేది వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుందని షెడ్యూల్ ఎన్నికల సంఘం వెల్లడించింది. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సుమారుగా 1394 మంది ఈ ఎన్నికల్లో ఓటు వినియోగించుకోనున్నారు. నిన్నటి వరకు మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేశారు. అనంతరం ఈ స్థానం ఖాళీ కావడంతో ప్రస్తుతం ఉప ఎన్నిక అనివార్యమైంది.

**రేసులో మన్నే జీవన్ రెడ్డి, సీతా దయాకర్ రెడ్డి:**

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ ఎమ్మెల్సీ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. అయితే మాజీ మంత్రి చిన్నారెడ్డిని లేదా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేతను పోటీలో నిలుపుతారని భావించారు. తాజాగా చిన్నారెడ్డికి కేబినెట్ ర్యాంక్?తో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పారు. దీంతో రేసులోకి ఇటీవలే పార్టీలో చేరిన పారిశ్రామిక వేత్త మన్నే జీవన్ రెడ్డి వచ్చారు. ఆయననే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బరిలో నిలుపుతారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవీ హామీతోనే మన్నె జీవన్ రెడ్డి పార్టీలో చేరాడని ఆయన అనుచరులు చెబుతున్నారు. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించిన సీతా దయాకర్ రెడ్డి సైతం అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవలే మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ కోసం సైతం ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎంపీ టికెట్ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డికి ఖరారు కావడంతో ఎమ్మెల్సీగానైనా అవకాశం ఇస్తారో లేదో అని వేచిచూస్తున్నట్లుగా తెలిసింది.

## హెచ్‌ఎండీఏ డైరెక్టర్లే లక్ష్యంగా.. విజిలెన్స్ సోదాలు!

-మొదటి పేజీ తరువాయి

ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లేఅవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా, హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉన్న హెచ్‌ఎండీఏ కార్యాలయంలో వివిధ జోన్‌లకు చెందిన ఫైళ్లను తెప్పించుకొని తనిఖీ చేశారు. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్‌ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించుకొని పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హైరైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.

## ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్.. రేడియల్ రోడ్లు

-మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్‌పై సమీక్ష జరిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్‌ఎండీఏ పరిధిలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం ఆదేశించారు.

## చేతులెత్తి మొక్కుతున్నా.. బండి సంజయ్ యాత్రను అడ్డుకోవద్దు

పార్టీ కార్యకర్తలు, ప్రజలకు విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం

ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలిగించొద్దని సూచన

తన తల్లిని అవమానించినా సంయమనంతో ఉంటున్నానని వెల్లడి

ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని, పరీక్షలు సాఫీగా జరిగేందుకు సహకరించాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ నేత బండి సంజయ్ యాత్రను అడ్డుకోవద్దంటూ చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు యాత్రను అడ్డుకుంటారని బీజేపీ నేతలు సెక్యూరిటీ కోరితే ఇంటర్ విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు.



రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద సెక్యూరిటీ కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో బండి సంజయ్ యాత్రకు బందోబస్తు కల్పించాల్సి వస్తే పరీక్షా కేంద్రాల వద్ద సెక్యూరిటీ లేకుండా పోతుందన్నారు. ఇతరత్రా శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతాయని, అందుకే బండి యాత్రను అడ్డుకోవద్దని చెప్పారు. అదే సమయంలో రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని బీజేపీ నేతలకు హితవు పలికారు. ఈ మేరకు బుధవారం ఉదయం పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఓ వీడియో ట్వీట్ చేశారు. "ఐదేళ్లు ఎంపీగా ఉన్నా నియోజకవర్గంలో ఒక్కసారి కూడా కనిపించని బండి సంజయ్.. ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ యాత్రలంటూ నియోజకవర్గానికి వస్తున్నాడు. ఇన్నాళ్లూ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు. ఇప్పుడు హుస్నాబాద్ ప్రజలను మళ్లీ మభ్య పెట్టేందుకు యాత్ర చేస్తున్నాడు. నా వ్యాఖ్యల కారణంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బండి సంజయ్ యాత్రకు దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఇంటర్ పరీక్షలు జరుగుతున్న వేళ పోలీసు బలగాలను యాత్రలకు బందోబస్తు కోసం పంపితే పరీక్షా కేంద్రాల వద్ద సెక్యూరిటీ లేకుండా పోతుంది. విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది. ప్రజాశీర్వాదంతో గెలిచిన నాకు ప్రజా సేవే ముఖ్యం. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ప్రజలకు సేవ చేయడంపైనే పూర్తిగా దృష్టిపెట్టాను. బండి సంజయ్ పాదయాత్రను అడ్డుకోవాలనే ఉద్దేశం మాకు లేదు. ఆయన మతిభ్రమించి చేసిన వ్యాఖ్యలకు బాధ కలిగినా సంయమనం పాటిస్తున్నా. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కలగకూడదనే మౌనంగా ఉంటున్నా. నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు కూడా సంయమనం పాటించాలని రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నా.. బండి సంజయ్ యాత్రను ఎక్కడా అడ్డుకోవద్దు" అని మంత్రి పొన్నం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు.

## సంపాదకీయం

# జర్మనీలో మత రాజకీయాలకు దెబ్బ

ఇండియాలోనే కాక ప్రపంచమంతా మత వాద పక్షాలు అధికారానికి రావడానికి అనేక ఎత్తుగడలు వేస్తున్నాయి. వాటిల్లో జర్మనీ ఒకటి. ఉత్తర జర్మనీలో హాంబర్గ్ నగర సమావేశ మందిరం (సిటీ హాల్) ముందు జనవరి 28 న తీవ్రవాద మత రాజకీయాలకు వ్యతిరేకంగా భారీ నిరసన ప్రదర్శన జరిగింది. ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం లేదు అని రాసి ఉన్న నినాద పత్రాలతో (ప్లకార్డులతో) నిరసన కారులు ఆందోళన చేశారు. ఆరు వారాలుగా మితవాద తీవ్రవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యానికి మద్దతుగా పదుల లక్షల్లో ప్రజలు నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అనేక నగరాలు, పట్టణాలలో ఈ ఆందోళనల, ప్రదర్శనల హోరు రేకెత్తింది. వ్యాపించింది.జర్మనీ మితవాద పార్టీ, ఆల్టర్నేటివ్ ఫర్ డ్యూచ్ ల్యాండ్ (ఎఎఫ్‌డి), ప్రాంతీయ ఎన్నికలలో తక్కువ తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమి ఎఎఫ్‌డి కి గట్టి దెబ్బ. విదేశీయుల సామూహిక బహిష్కరణకు సంబంధించిన దాని హేయమైన ప్రణాళికలు ఇటీవల బహిర్గతమయ్యాయి. ఇది దేశవ్యాప్తంగా భారీ నిరసనలకు దారితీసింది. ఎఎఫ్‌డి అమానవీయ చర్యల తర్వాత ఈ ఎన్నికలు దానికి మొదటి పరీక్ష. ఇందులో అది విఫలమైంది. ఆగ్నేయ రాష్ట్రమైన తురింగియాలోని గ్రామీణ జిల్లా సాలే-ఓర్లాలో జనవరి 28 నాటి జిల్లా ఎన్నికలకు ముందు, వలస వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న ఎఎఫ్‌డి తన రెండవ స్థానిక ప్రభుత్వ అధికారాన్ని పొందే అవకాశం ఉందని సర్వే సూచించింది. జనవరి 2024 మొదట్లో పరిశోధనాత్మక వార్తా సంస్థ 'కరెక్టివ్' ఒక నివేదికను ప్రచురించింది. అందులో 2023 నవంబర్ సమావేశ నిర్ణయాలను బయటపెట్టింది. ఆ సమావేశంలో ఎఎఫ్‌డి, ఇతర తీవ్ర మితవాద పక్షాల నాయకులు వలసదారు విదేశీయులను, అసమీకృత అనగా జర్మన్ జాతీయులు కాని జర్మన్ పౌరులను మొత్తంగా బహిష్కరించే ప్రణాళికలను చర్చించారు. ఈ నివేదిక ప్రకటన తర్వాత జరిగిన ఈ మొదటి ఎన్నికల ఫలితాలను ప్రజలు గుర్తించారు. కన్జర్వేటివ్ క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిస్టియన్ హెర్గోట్, ప్రాంతీయ ఎన్నికలలో ఎఎఫ్‌డి అభ్యర్థి ఉవే థ్రమ్‌ను ఓడించారు. కరెక్టివ్ నివేదిక విడుదల కాకముందు పోటీలో బాగా ముందంజలో ఉన్నప్పటికీ, థ్రమ్ 47.6% ఓట్లను మాత్రమే పొందగలిగారు. హెర్గోట్ 52.4% ఓట్లతో గెలిచాడు. తురింగియా రాష్ట్రం ఎఎఫ్‌డికి బలమైన కోటగా పరిగణించబడుతుంది. అనేక ఇతర తూర్పు రాష్ట్రాలలో ఉన్నట్లుగా, ప్రస్తుతం అక్కడ ఎఎఫ్‌డి 30శాతానికి పైగా ఆమోదం కలిగి ఉందని, జర్మన్ సమాఖ్య పన్నుల ఆదాయం ద్వారా నిధులు పొందుతున్న జర్మన్ ప్రభుత్వ, ప్రజా యాజమాన్య అంతర్జాతీయ ప్రసార సంస్థ డ్యుయిష్ వెల్లే నివేదించింది. ఎఎఫ్‌డి మద్దతు దేశ వ్యాప్తంగా పెరుగుతూ 20% మార్కులకు చేరువలో ఉంది. ఎఎఫ్‌డి రాజకీయ నాయకుల, ఇతర మితవాద తీవ్రవాదుల బహిష్కరణ ప్రణాళికను ఇటీవల కనుగొన్న తర్వాత, వలస వ్యతిరేక ఎఎఫ్‌డికి వ్యతిరేకంగా పౌర సమాజం సమీకరణకు జనవరి 28 జిల్లా ఎన్నికల ఫలితం విస్తృత సంకేతంగా పరిగణించబడిందని 'ది గార్డియన్' పత్రిక నివేదించింది. సాలె-ఓర్లా జిల్లాలో దాదాపు 66 వేల ఓటర్లు ఉన్నారు. జర్మన్ దేశ గణాంకాల సంస్థ లెక్కల ప్రకారం ఈ జిల్లా దేశంలోని అత్యంత పేద జిల్లాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. గత వేసవిలో ఎఎఫ్‌డి అభ్యర్థి రాబర్ట్ సెసెల్మాన్ తురింగియాలోని సోన్నెబర్గ్‌లో పార్టీ మొదటి కౌంటీ అడ్మినిస్ట్రేటర్ పదవిని గెలుచుకున్నారు. ఈ గెలుపు ఎఎఫ్‌డికి ఒక ముఖ్యమైన ప్రతీకాత్మక మైలురాయి. అతి ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడే తురింగియా రాష్ట్ర ఎఎఫ్‌డి నాయకుడు బ్జోర్న్ హాక్, సెప్టెంబరులో జరగబోయే రాష్ట్రవ్యాప్త ఎన్నికలను సమాఖ్య ప్రభుత్వంలోకి ప్రవేశించడానికి సంభావ్య దూకుడు బల్లగా పార్టీ చూస్తుందని పేర్కొన్నారు. జూన్‌లో సోన్నెబెర్గ్‌లో విజయం సాధించిన తర్వాత తమ మద్దతుదారులతో, ఇది ప్రారంభం మాత్రమేనని హాక్ అన్నారు. సోన్నెబెర్గ్‌లో పార్టీ విజయం 2025 లో సమాఖ్య ప్రభుత్వంలోకి తమ ప్రవేశానికి మార్గం సుగమం చేయగలదని ఎఎఫ్‌డి నాయకురాలు అలిస్ వీడెల్ గత వారం అన్నారు. ప్రస్తుతం సెంట్రల్- లెఫ్ట్ రాజకీయాల సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఓలఫ్ స్కోల్జ్ జర్మన్ ఛాన్సలర్. ఇప్పుడు ఎఎఫ్‌డి జర్మనీలోని మొత్తం 16 రాష్ట్రాలలో అధికారం నుండి మినహాయించబడింది. ఎందుకంటే ఇతర పార్టీలు దానితో ఎలాంటి కూటమిని ఏర్పాటు చేయడాన్ని తోసిపుచ్చాయి. దీనికి కారణం దాని వివాదాస్పద వలస వ్యతిరేక, జర్మన్ జాతి సమీకరణ ప్రణాళిక.ఎఎఫ్‌డి మన మతోన్మాద కార్పొరేట్ ఫాసిస్టు బిజెపి లాంటిది. ఇండియాలో ముస్లింలకు భారత పౌరసత్వాన్ని రద్దు చేసి, పౌరసత్వ, ఓటు, మానవ హక్కులను లేకుండా చేయడానికి బిజెపి ప్రభుత్వం జాతీయ పౌరసత్వ జాబితాపట్టిక, జాతీయ జనాభా నమోదు లాంటి చట్టాలను చేసింది. ఇండియాకు వలస వచ్చిన వైదిక విదేశీయులకు మతాధారంగా భారత పౌరసత్వం కట్టబెట్టే పౌరసత్వ సవరణ చట్టం చేసింది. అస్సాం, అనేక ఉత్తర భారత రాష్ట్రాలలో ఈ చట్టాలకు వ్యతిరేకంగా, తీవ్ర నిరసన ఉద్యమాలు జరిగాయి. వాటిలో ఢిల్లీలో జరిగిన షాహీన్‌బాగ్ ఉద్యమం ప్రత్యేకమైంది. అందులో ముస్లిం మహిళలు మాత్రమే పాల్గొన్నారు. భారత రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ, జాతీయ గీతాలను భక్తి శ్రద్ధలతో ఆలాపిస్తూ అలుపెరుగని శాంతియుత ఉద్యమం నడిపారు. కోవిడ్ సాకుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం బలవంతంగా నిరసన శిబిరాన్ని ఎత్తివేసింది. 2024 సాధారణ ఎన్నికల ముందు బిజెపి అనేక భావజాల మతపర ఎత్తుగడల పనులు చేసింది. చేస్తోంది. ఈ ఎన్నికల్లో రాబోయే పార్లమెంటు సీట్ల సంఖ్య లో మోడీ గారడీ నినాదాలు ఇస్తున్నారు. బిజెపి అనుకూల కార్పొరేట్ మాధ్యమాల అంచనాలు మోడీని మేఘాలపై కూర్చోబెడుతున్నాయి. జర్మనీలో మధ్యేమార్గ పార్టీలతో సహా సోషల్ డెమొక్రాటిక్ పార్టీలు ఎఎఫ్‌డిని దూరం పెట్టాయి. ఇండియాలో కూడా వామపక్షాలు, కాంగ్రెస్, సోషలిస్టులతో పాటు మధ్యేమార్గ, సున్నిత మెతక ధోరణి ప్రతిపక్షాలన్నీ బిజెపి మతవాద, కార్పొరేట్ ఫాసిజాన్ని తిరిగి కుర్చీ ఎక్కకుండా చేయడానికి కలిసిమెలిసి పని చేయాలి. తిండి ఉంటే ఎవరు ఎంత తినాలో నిర్ణయించుకోవచ్చు. అందుకే ముందుగా గెలుపు కోసం పోరాడాలి. సాధించాలి.

# మారిషస్ ద్వీపంలో నరసింహ శతకం

ఇద్దరు బెంగాలీలు కలిస్తే బెంగాలీ భాషలో, ఇద్దరు తమిళులు కలిసినప్పుడు తమిళంలో మాట్లాడుకోవడం సర్వత్రా అగుపించేదే. ఇద్దరు తెలుగువారు కలిస్తే తెలుగులో తప్ప ఇతర భాషలలోనే మాట్లాడతారు అనేది ఒక పెద్ద పరిహాసంగా, వేళా కోళంగా మిగులు ప్రచారంలో ఉంది. జన్మ స్థలానికి మాతృదేశానికి బహు దూరంగా ఉన్నా దశాబ్దాలుగా తమ వారితో సంబంధాలు లేకున్నా, తాము ఉండే దేశంలో అధికారిక వ్యవహార భాషలు తమ మాతృభాష కాకున్నా, తాము నిత్యకృత్యంగా తమ ఇళ్లల్లో తమ వారితో సైతం తమ మాతృభాష అయిన తెలుగులో మాట్లాడకున్నా, స్వ భాషపై స్వాభిమానంతో, దేశం కాని దేశంలో తెలుగును మరుగున పడనీయకుండా కాపాడుకోవడం గొప్ప విషయమే మరి. అంతేకాదు తమ వారసులకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారిక కతను సాధించి పెట్టేందుకు కృతనిశ్చయంతో, తెలుగు భాషా మాధ్యమంలో పాఠశాలలు నిర్వహింప చేసుకుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదివించడం గొప్పలలో కెల్లా గొప్ప . బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్ కు వెళ్ళిన వ్యవసాయ కూలీలు దాదాపు 190 సంవత్సరాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరి రక్షిస్తూనే ఉన్నారు. తెలుగు భాషను నేర్చుకోవడంలో, పరిరక్షించు కోవడంలో, మారిషస్ లో స్థిరపడిన తెలుగువారికి, నాటి నుండి నేటి వరకు "ధర్మపురి నరసింహ శతకం" ప్రధాన పాత్ర వహించడం విశేషం.మారిషసు ఆఫ్రికా ఆగ్నేయ తీర సమీపాన నెలకొని, ప్రజలలో బహుళ సంప్రదాయాలు, బహుళ మతాలు, బహుళ సంస్కృతులు, బహుళ భాషలకు చెందిన ప్రజలు ఉన్నారు. ద్వీప దేశ ప్రభుత్వం " వెస్టు మినిస్టరు పార్లమెంటరీ సిస్టం " విధానంలో రూపొందించ బడింది. మారిషసు ప్రజాపాలన, ఆర్థికం, రాజకీయ స్వాతంత్రాలు అత్యున్నత స్థాయిలో ఉన్నట్లు వర్గీకరించబడింది. ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డ తెలుగు వాళ్ళలో మారిషస్‌లో ఉన్నవారిది ప్రత్యేక స్థానం. అక్కడ ఉన్న 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లు ఉంటారు. వారంతా 1835లో బానిసత్వ నిర్మూలన నిర్ణయం జరిగాక, మారిషస్ సమాజం, ఆర్థిక వ్యవస్థ, ప్రజా జీవితాలపై ప్రభావం చూపాక, చాలామంది వ్యవసాయ కూలీలుగా, చెరుకు తోటలో పనిచేసేందుకు మారిషస్ కు తీసుకెళ్ల బడినారు. వారు చక్కెర ఎస్టేట్ లలో, కర్మాగారాలలో, రవాణా, నిర్మాణ రంగాలలో పని చేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి సేవలు చేసేందుకు, ఒప్పంద (కాంట్రాక్టు) సేవకులుగా పని చేసేందుకు ప్రవేశించిన తొలి దేశం మారిషస్ కావడం గమనార్హం. అక్కడకు వెళ్ళి స్థిరపడిన వారంతా స్థానిక మారిషియన్ క్రియోల్‌ని మాతృ భాషగా



చేసుకున్నారు. అలా స్థిరంగా ఉండేవారిలో తెలుగువారు కూడా ఉన్నారు. తమ పూర్వీకుల భాష తెలుగును సొంత భాష అని, క్రియోల్ తమ మాతృ భాష అని చెప్పుకోవడం వారి ప్రత్యేకత. వారు ఇళ్లలో కూడా క్రియోల్ భాషలోనే మాట్లాడు కుంటారు. అయినా వారికి తెలుగు మీద ఆసక్తి, అభిమానం ఉన్నాయి. 1835 నుండి మారిషస్ లో స్థిరపడిన మొదటి తరం వారిలో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నా, అందులోని చదువుకున్నవారు, తమ పిల్లలకు ఇసుకపై తెలుగు అక్షరాలు దిద్దించి, నేర్పించడం ప్రారంభించారు. తర్వాత బీచ్ లలో ఇసుక తిన్నెలపై, (తాటి ఆకుల) తాళ పత్రాలపై అక్షరాలను నేర్పించారు. అక్షరాలు గుణితం రాయడం వచ్చినా, ఉచ్ఛారణ విషయంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. వాక్య నిర్మాణం రాని , వ్యాకరణం అంతగా తెలియని, విషయ పరిజ్ఞానం అంతగా లేని స్థితిలో, మౌఖిక బోధన ద్వారా పిల్లలకు భాషపై అవగాహన కల్పించే కృషి సల్పారు. ఈ క్రమంలో ధర్మపురి నివాసి "శేషప్ప" కవి రాసిన "నరసింహ శతకం" ప్రధాన పాత్ర పోషించింది. ఆపాటికే తెలుగువారి స్వస్థలాలలోనే గాక, ఇతర ప్రాంతాల్లోనూ మాధ్యమం ఏదైనా, తెలుగు విద్యార్థుల కోసం నరసింహ శతకం పాఠ్యాంశంగా ఉండేది. చాలా వరకు పద్యాలు అధిక సంఖ్యాకులకు కంఠోపాఠంగా ఉండేవి. 'చిన్న నాడు వీధి బళ్లు అందించిన పుస్తకం నరసింహ శతకం" అని జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సి.నా. రె.ఎప్పుడూ చెపుతుండే వారు. బ్రిటిష్, నైజాం పాలకుల హయాంలోనూ యావదాంధ్ర ప్రాంతంలో నాటి రోజుల్లో నరసింహ శతకం పద్యాలు అధ్యయన అంశాలుగా చేర్చబడి కంఠస్థంగా ఉండేవి. సులభతరమైన భాష, పలు ఆసక్తి కలిగించే విషయాలు, కలిగిన నరసింహ శతకం పద్యాలను వీధి బళ్లల్లో కంఠస్తం చేయించేవారు. తద్వారా పిల్లలకు ఉచ్చారణలపై సాధికారికత కల్పించేవారు. అదే పద్ధతిని అనుసరించి మారిషస్ లోనూ పిల్లలకు కంఠస్తం చేయించే వారు. అంతేకాకుండా ప్రతి సాయంత్రం నిర్ణీత స్థలాలలో తెలుగు వారంతా చేరి, నరసింహ శతక పద్యాలు రామదాసు కీర్తనలు, వివిధ భజనలు, కీర్తనలు, శ్లోకాల ద్వారా భాషపై పట్టుకు అభ్యాసం చేయించారు. అలాగే తమ స్వస్థలం ఉండి తప్పించుకున్న "పెద్ద బాలశిక్ష" ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసానికి ఎంతగానో దోహద పడింది.

అక్కడి కొత్త తరం చాలా ఆసక్తిగా తెలుగు నేర్చుకుంటోంది. ఒకటో తరగతి నుంచి యూనివర్సిటీ వరకూ తెలుగు నేర్చుకునే అవకాశం ఉంది. అక్కడి వారు తెలుగు సినిమాలు చూస్తుంటారు. మారిషస్ అధికారిక టీవీ చానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి చానెల్ మారిషస్‌లో వస్తుంది. ఇక తెలుగు వారికోసం చాలా సంస్థలు ఉన్నాయి. ఆ సంస్థల ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. భాషే కాదు, సంస్కృతిపై కూడా వారికి ప్రేమ ఉంది. కూచిపూడికి మారిషస్‌లో ఆదరణ ఉంది. మరో ఆసక్తికర విషయం, అక్కడి తెలుగు వాళ్లకు కులం లేదు. అంతేకాదు, అక్కడి తెలుగువారి ఇంటి పేర్లు కాస్త విభిన్నంగా ఉన్నాయి. చాలా మంది తమ పూర్వీకుల పేరును ఇంటి పేరుగా వాడుతూ పేరు చివర ఇంటి పేరు రాసుకుంటున్నారు. వెంకట స్వామి, పెంటయ్య, సీతప్ప, కుప్పమ్మ, అప్పడు వంటివి అక్కడి వారి ఇంటి పేర్లలో కొన్ని. ఆ దేశంలో ప్రభుత్వం తెలుగు నేర్చుకోవడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలు ఉన్నాయి. మారిషస్ యూనివర్సిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులు ఉన్నాయి. అంతే కాకుండా, మారిషస్ తెలుగు మహా సభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి.

## ప్రత్యేకతల సమాహారం

# మొరార్జీ దేశాయ్ జీవితం

పాశ్చాత్య సాంప్రదాయం ప్రకారం పుట్టిన తేదీన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతి ఏడూ అలా పాశ్చాత్య సంస్కృతి ప్రభావాన పుట్టిన తేదీన భారత దేశంలోనూ జన్మదినం సందర్భంగా వేడుకలు జరుపుకోవడం సర్వసాధారణం. అయితే భారత దేశ చరిత్రలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, వివిధ పదవులను అలంకరించి, దాదాపు శత సంవత్సరాలు జీవించిన ఒక గొప్ప నాయకునికి అలాంటి అవకాశం లేకుండా పోయింది. అందుకే ఆ దివంగత గొప్ప నాయకుని జన్మదినం చాలా మందికి గుర్తుండదు. ఆయనే దివంగత భారత ప్రధాని మొరార్జీ దేశాయ్. కారణం ఆయన ఫిబ్రవరి 29వ తేదీన జన్మించడమే. లీపు సంవత్సరము అయితే తప్ప ఆయనది ప్రాతి సంవత్సర జన్మదినం కాకపోవడమే. నాలుగు ఏళ్లకు ఒకసారి మాత్రమే ఫిబ్రవరి 29 రావడం కావడమే. జన్మదిన ప్రత్యేకత లాగే పలు విధ ప్రత్యేకతల సమాహారం మొరార్జీ జీవితం.మొరార్జీ దేశాయ్ పండిన 99 ఏళ్ళ వయసు వరకు జీవించినా, ఫిబ్రవరి 29 న జన్మించి నందున అయన తన జీవిత కాలంలో కేవలం 24 పుట్టిన రోజులను మాత్రమే చూసి, 25వది రావడానికి కొద్ది రోజుల ముందు కన్ను మూశారు. పార్లమెంటులో ఎనిమిది వార్షిక మరియు రెండు మధ్యంతర బడ్జెట్లను ప్రదర్శిస్తూ మొరార్జీ దేశాయ్ ఒక ప్రత్యేకమైన రికార్డును కలిగి ఉన్నారు. 1964 మరియు 1968 లో ఫిబ్రవరి 29 న రెండు కేంద్ర బడ్జెట్లను సమర్పించిన ఆర్థిక మంత్రిగా ఆయనకు ప్రత్యేకమైన ప్రత్యేకత ఉంది, ఇది అయన పుట్టినరోజు కావడం గమనార్హం.దేశంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచిన నేతగా చరిత్రలో మిగిలి పోయారు. అత్యధిక పౌర పురస్కారాలను అందుకున్న ఏకైక భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. పాకిస్తాన్ సంబంధిత అత్యున్నత పౌర పురస్కారం... నిషానే - ఎ - పాకిస్తాన్ - 1986 లో గెలుచుకున్న ఏకైక భారతీయుడు. 1991లో భారత రత్న పురస్కారం పొందారు. అలా భారత దేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలైన భారత రత్న, నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు మొరార్జీ. మొరార్జీ దేశాయ్ బొంబాయి రాజ్యంలో (ప్రస్తుతం గుజరాత్) బల్సర్ జిల్లాకు చెందిన భడేలీ గ్రామంలో 1896 ఫిబ్రవరి 29 న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ముంబైలోని విల్సన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత ఆయన గుజరాత్ లో సివిల్ సర్వీసులో చేరారు. 1927-28 గోద్రాలో జరిగిన అల్లర్ల సమయంలో హిందువులపై మెతక వైఖరి అవలంబించాననే అపరాధ భావంతో మే1930న అతను గోద్రా డిప్యూటీ కలెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసారు. మహాత్మాగాంధీ అధ్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన శాసనోల్లంఘన



ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అనేక సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు. తన తెలివైన నాయకత్వ నైపుణ్యాల వల్ల స్వాతంత్ర్య సమర యోధులంద రికీ అభిమాని అయ్యారు. గుజరాత్ ప్రాంతంలో భారత జాతీయ కాంగ్రెస్‌కు ముఖ్యమైన నాయకుడయ్యారు .1934, 1937 లలో ప్రాంతీయ ఎన్నికలు జరిగినప్పుడు, అతను బొంబాయి ప్రెసిడెన్సీలో వరుసగా రెవెన్యూమంత్రి, హోంమంత్రి బాధ్యతలను చేపట్టారు.1952లో బొంబాయి రాష్టానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకో బడ్డారు. బొంబాయి రాష్ట్రం ద్వి భాషా రాష్ట్రంగా ఉండేది. బొంబాయి రాష్ట్రంలో గుజరాత్, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు ఉండేవారు. ధృఢమైన గంధేయవాదిగా దేశాయ్, ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ సోషలిస్టు విధానాలకు వ్యతిరేకంగా సామాజిక సంప్రదాయ వాదిగా, అనుకూల - వ్యాపార, ఉచిత సంస్థ సంస్కరణలకు అనుకూలంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఎదిగిన దేశాయ్, అవినీతి వ్యతిరేక అంశాలతో తీవ్ర జాతీయ వాదిగా, ప్రధానమంత్రి నెహ్రూ, అయన మిత్రపక్షాలను విభేదించారు. దేశాయ్ ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా సేవల నందించారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టారు. బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోం మంత్రి, ఆర్థిక మంత్రి, ప్రతిపక్ష నేత పదవులతొ పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని కూడా చేపట్టారు. 1977 మార్చి 24వ తేది మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1979 జూలై 26 వరకు భారత దేశానికి 4వ ప్రధానిగా తన సేవల నందించారు. భారత రాజకీయ చరిత్రలో 81 సంవత్సరాల వయసులో ప్రధాని పదవిలో ఉన్న నేత. అలాగే కాంగ్రెసేతర ప్రధానిగా పదవి చేపట్టి, 1979లో ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. రెండున్నర సంవత్సరాలు (మార్చి 1977 నుండి జూలై 1979 వరకు) మాత్రమే ప్రధానిగా ఉన్నారు. వివాదం లేకుండా ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలు గడిపిన గొప్ప నాయకుడు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన తరువాత, ఆయన ఎప్పుడూ చురుకైన రాజకీయాల వైపు తిరిగి చూడలేదు. మొరార్జీ దేశాయ్ జనతాపార్టీకి 1980 సార్వత్రిక ఎన్నికలలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రచారం చేశారు, కాని ఎన్నికలో పోటీ చేయలేదు. అయన "యూరిన్ థెరపీ"ని అభ్యసించే వారు. 1978లో "మూత్ర చికిత్స" దీర్ఘకాలిక అభ్యాసకుడైన దేశాయ్ డేంరాథర్ తో "60 మినిట్స్" కార్యక్రమంలో మాట్లాడుతూ మూత్రం త్రాగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. వైద్య చికిత్స పొందలేని లక్షల మంది భారతీయులకు మూత్ర చికిత్స అనేది పరిపూర్ణ వైద్య పరిష్కారం అని దేశాయ్ వివరించారు. స్వ మూత్రం తాగడం ద్వారా తన దీర్ఘాయువుని కాగలిగానని చెప్పారు. దీనిని "జీవజలము" అని పిలిచారు. మొరార్జీ దేశాయ్ దృష్టిలో నిజాయితీ అనేది ఒక విశ్వాసం తప్ప అవసరం కాదు. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉండేవారు. క్లిష్టమైన సందర్భాల్లో కూడా ఆయన రాజీపడిన దాఖలాలు లేవు. 'జీవితంలో ప్రతి ఒక్కరూ నిజాయితీకి కట్టుబడి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలన్న ధర్మ సూత్రాన్ని' మొరార్జీ దేశాయ్ ఆచరించి చూపించారు. దేశాయ్ 1896 లో జన్మించారు. పదవీ విరమణ తరువాత అయన ముంబైలో నివసించి సంతోషంగా గడిపి, 1995 లో 99 సంవత్సరాల వయసులో మరణించారు. దేశాయ్ తన 100 వ పుట్టిన రోజుకు కొద్ది నెలల వ్యవధిలో 1995 ఏప్రిల్ 10 న కన్ను మూశారు. అత్యధిక కాలం జీవించిన దివంగత భారత ప్రధానిగా పేరు గడించారు.

# స్థానిక వార్తలు

# వాయిదా పడిన ఎంపీపీ ఎన్నిక

## స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఎంపీపీ ఎన్నిక వాయిదా



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలో ఖాళీగా ఉన్న ఎంపీపీ అధ్యక్షుడి ఎన్నికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అబ్దుల్ హై ఆధ్వర్యంలో ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికకు ప్రొసీడింగ్ అధికారిగా వెంకటేశ్వర్లు జిల్లా క్రీడలు యువజన అధికారి వ్యవహరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, పార్టీలకు చెందిన ఎంపిటిసిలు మొత్తం ఎనిమిది మంది హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి గురుజ ఎంపిటిసి పెందూర్ లలిత ఎంపిపి పదవి కోసం నామినేషన్ వేయగా ఆమెకు గుడిహత్నూర్, సీతా గొంది ఎంపిటిసిలు అంకతి సవితా, చిట్యాల కృష్ణవేణి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ నుండి మన్నూర్ ఎంపీటీసీ కేంద్రే జ్ఞానొబా నామినేషన్ వేయగా ఆయనకు తోషం, మచ్చాపూర్ ఎంపీటీసీలు శగీర్ ఖాన్, వచ్చాలబాయి మద్దతు తెలిపారు. బీజేపీ నుండి ఇద్దరు ఎంపిటిసిలు ఉండగా వారు నామినేషన్ వేయకపోగా ఎవరికి మద్దతు కూడా తెలుపలేదు. అధికారులు కొద్దిసేపు వేచి చూడగా ఎవరికి సరైన మెజారిటీ రాకపోవడంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికను మళ్లీ గురువారం రోజున నిర్వహిస్తామని ప్రొసీడింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## భవన నిర్మాణానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన దరిమిశెట్టి రవీందర్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండల ఉట్ల మత్స్య శాఖ భవన నిర్మాణానికి సంఘము సభ్యులు సాయం కోరగా ఒక లక్ష 1,00,000 రూపాయలు ఎల్లమ్మ గూడెం మాజీ సర్పంచ్ రవీందర్ ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారికి సంఘము సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు బొగురు సత్యనారాయణ, పూజారి రాజు, బొగురు మల్లేష్ పూజారి పెద్ద శ్రీను బిషిగారి కృష్ణ పూజారి చిన్న శ్రీను, బుషిగారి భిక్షపతి బొగురు శ్రీను సంఘము అధ్యక్షుడు సుంకరబోయిన బోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**వాస్తవ నేస్తం,వైరా:** మున్సిపాలిటీలో ఇంటి పన్నులను అధికంగా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిందని గతంలో ఉన్న ఇంటి పన్నులు రేట్లను వంద శాతం పెంచి ప్రజలపై పెనుబారం మోపారని విమర్శించారు. మున్సిపాలిటీలోని విలీన గ్రామాల్లో సైతం అధిక పన్నులు వేశారని ఆరోపించారు. 2000 రూపాయలు కట్టే ఇంటి పన్నును 50వేల వరకు పెంచారని దీనివల్ల మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భూక్య వీరభద్రం తోట నాగేశ్వరరావు స్థానిక మండల నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124-డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ లోని సమస్యల గురించి కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి విచ్చేసి వారి సమస్యలను తెలియచేయడం జరిగింది. వెంటనే స్పందించిన కార్పొరేటర్ కాలనీకి వెళ్లి వారితో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణేష్ నగర్ కాలనీ ప్రజలు విన్నవించిన్న ప్రకారం ప్రధానంగా గతంలో కాలనీకి ఒకవైపు ప్రహరీ గోడ ఉండేదని, ఇప్పుడు అది శిథిలావస్థకు చేరి పడిపోవడంతో దొంగల బెడద ఎక్కువై కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి ఈ సమస్యను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రహరీ గోడ పునర్నిర్మాణం జరిగిలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే కాలనీలో కొంతమేర పెండింగ్ ఉన్న డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోమేశ్వరరావు, నరసింగ్, రెడ్డి, మోజెస్, కనకయ్య, మహేందర్, జానీ, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పదవి విరమణ పొందుతున్న శాంతాబాయికి శుభాకాంక్షలు తెలిపిన వారి ఆత్మీయులు

**వాస్తవ నేస్తం,ముధోల్ (లోకేశ్వరం):** లోకేశ్వరం మండలంలో గల గడచాందా గ్రామంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో వాచ్ వుమెన్ గా విధులు నిర్వహిస్తున్న ముధోల్ కి చెందిన జోందలే శాంతాబాయి నేడు పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా వారి ఆత్మీయులు, శ్రేయోభిలాషులు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విధుల్లో ఎవరిని బాధపెట్టకుండా నిస్వార్థంగా విధులు నిర్వహిస్తూ అందరి మెప్పు పొందరన్నారు. పదవి విరమణ అనంతరం నూరేళ్లు ఆరోగ్యాంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.జ్యోతి సంజయ్, సుజాత నాగభూషణ్,విశాఖ సునిల్, సుప్రియ అనిల్ తదితరులు పదవి విరమణ పురస్కరించుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్త మానవాళికి శక్తి స్వరూపం శ్రీ బాగలముఖి

**అమ్మ ఆశీర్వాదంతో ప్రజల కష్టాలు తొలగాలి**
**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలంలో జరిగిన శ్రీ బగళాముఖి అమ్మ వారి ప్రథమ వార్షికోత్సవంలో నీలం మధు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ హిందూ సోదరులు పవిత్రంగా ధ్యానించే దశ మహా విద్యాలలో బగళాముఖి ముఖ్యమైన దేవత అన్నారు. బగళాముఖి అమ్మ వారిని ఆరాధించడం ద్వారా సకల కష్టాలు తొలుగుతాయని భక్తుల నమ్ముతారని అన్నారు. అంతటి విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆ అమ్మవారి దయతో ప్రజల సకలకష్టాలు తొలగి ఆనందంగా వుండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేశ్ గుప్తా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పోచయ్య, లక్ష్మి నరసింహా, రామ గౌడ్, దేవేందర్, శ్రీమాన్, కొండల్, వెంకటేశ్, లక్ష్మి నారాయణ, సంతోష్, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కచొరవతో సీసీ రోడ్ల నిర్మాణం



**వాస్తవ నేస్తం,బోనకల్:** బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో గ్రామంలో సుమారుగా 30 లక్షల రూపాయలు మంజూరైనాయి అట్టి రోడ్లను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గానికి స్వర్ణయగమని పేర్కొన్నారు. గ్రామానికి ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రగతి భవన్ వెళ్లి మంజూరు కోసం దరఖాస్తు చేయనున్నట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గతం బాలరాజు, కార్యదర్శి భూశి రాజు సహాయ కార్యదర్శి ఖమ్మంపాటీ యోహాన్ కోశాధికారి మర్సకట్ల సంజీవరావు సభ్యులు బుద్ధ భూపాల్ సోమ శాంతయ్య తోటమాల రవి గుజ్జు ఆనందరావు తెలగపల్లి వీరయ్య కోటపర్తి సతీష్ దీరిపురపు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి రాహుల్ మాజీ సర్పంచ్ కొప్పుల పెద్దకాంతయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను అధికారులతో పరిశీలించిన కార్పొరేటర్



వాస్తవ నేస్తం,కూకట్పల్లి: హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని గ్రీన్ కోర్టు అపార్మెంట్ వద్ద తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నేడు పర్యటించడం జరిగినది అని , కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలని, మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యత గా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని జలమండలి అధికారులకు తెలియ చేయడం జరిగినది అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్నార్నె శ్రీనివాసరావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధి కారులు మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ అపార్ట్మెంట్ వాసులు చంద్రం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** ప్రశాంత్ నగర్ లోని దయార్ గూడా వాసులు పునర్నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయం పనులకు సంబంధించి ఐడిపిఎల్ సంస్థ కు సంబంధించిన వారు అభ్యంతరం తెలుపగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దాదాపు 100 సంవత్సరాల నుంచి ఇక్కడ ఈ దేవాలయం ఉందని ఇది కేవలం బఫర్ జోన్ లోనే ఉందని అన్ని పరిశీలించుకోవచ్చు అని వారికి సూచించారు. పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకుని ప్రజలు మనోభావాలు దెబ్బతీయొద్దని వారికి సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రెండు నెలల్లో నాళాల అభివృద్ధి పూర్తి కావాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రెవిన్యూ, వాటర్ వర్క్స్ జిహెచ్ఎంసి అధికారులతో నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనులు పై చర్చించి వీటి గుండా వెళ్ళే నాళాలు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. లేనియెడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అల్లాపూర్ డివిజన్లోని శబ్దార్నగర్, రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.. ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల తెలియపరచాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య కూడా రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.. ఈ సమావేశంలో కార్పొరేటర్ సభియా గౌసుద్దిన్, ఎమ్మార్వో స్వామి, డిఈ ఆనంద్, ఇరిగేషన్ ఏఈలక్ష్మి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కృష్ణవేణి స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** జాతీయ సైన్స్ దినోత్సవం (రామన్ ఎఫెక్ట్) పురస్కరించుకొని బెల్లంపల్లి స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఆలోచనలకు రూపకల్పననిస్తూ వివిధ రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్ తయారు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులు ప్రొటక్టెడ్ హెూం ఫ్రొం రేడియేషన్, గ్రాఫైట్ వెల్డింగ్, బయో గ్యాస్, ఎయిర్ పొల్యూషన్, హార్ట్ ఫంక్షన్, చంద్రయాన్ 3, వాటర్ బోట్, 3డి హార్ట్ మోడుల్, వాటర్ లెవెల్ ఇండికేటర్, మెటల్ డిటెక్టర్ మొదలైన మరెన్నో వివిధ రకాల సైన్స్ పరికరాలు విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే సైన్స్ సంబంధిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

# మాట ఇచ్చాం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

- రూ.5 మందలకు గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మంగళవారం చేవెళ్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 200 యూనిట్లు కరెంటు,500లకు సిలిండర్ పథకాలు ప్రారంభించిన సందర్భంలో జిన్నారం మండల కేంద్రంలో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి రేవంత్ రెడ్డి ప్రారంభించిన రెండు పథకాలు చాలా అభినందనీయమని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల లోపు మరో రెండు గ్యారెంటీలు ప్రారంభిస్తారని ఎంపీటీసీ లావణ్య నరేష్ తెలిపారు. గత ప్రభుత్వంలో చేసిన పొరపాట్లు చేయకుండా ఇచ్చిన పథకాలను ఒక్కొక్కటిగా ప్రారంభించడం సంతోషకరమని ఈ పథకాలతో ప్రజలకు భారం తగ్గి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని నమ్మకంతో మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు . యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మరో రెండు పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ మహిళలు గత ప్రభుత్వంలో బాధపడుతూ భారంతో జీవనం సాగిస్తున్న మహిళలకు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఊరట కలిగించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఈ రెండు పథకాలు వరంగా మారాయని దీనితో ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు గత ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడిపిందని ప్రతిపక్ష నాయకుల అవాకులు చివాకుల మాటలకు నిన్న ప్రారంభించిన పథకాలు ఒక చెంప పెట్టని అన్నారు గ్యారెంటీల పథకంలో దశలవారీగా పథకాలు ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, కోటేష్ గౌడ్, గోకర్ వెంకటేష్, గొర్ల యాదయ్య, ఏరవలి ప్రవీణ్, రొయ్యపల్లి రవి, మల్లేష్ యాదవ్, బాల్ రెడ్డి, పోచమ్మల స్వామి, నరేష్ చారి, అనిల్, రంజిత్, దిలీప్ యాదవ్, యాదమ్మ, తోరి ఎల్లమ్మ, ఈదిగాని బలమ్మ, ఎర్రవల్లి లక్ష్మి, కొంపల్లి యాదమ్మ, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేయగా పలువురు సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కల్పగూర్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లాలోని కల్పగూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీవీ. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్ పై ఆశక్తి పెంపొందించుకొని నూతన ఆధునిక వ్యవస్థలో భాగం పంచుకోవాలని.సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల జగదీశ్వర్, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు జి. శివకుమార్, ఉపాద్యాయులు ఆర్.గోపాల్, రామకృష్ణ రెడ్డి, విరాజ్ రెడ్డి, పద్మావతి,పవన్ జీత్ కౌర్, అఖిల, ఆఫీస్ సిబ్బంది సత్యవేద, నయిమ్, రాహుల్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## వేదం స్కూల్ అధినేత శ్రీనివాస రెడ్డికి ఘన సన్మానం



**వాస్తవ నేస్తం,ముధోల్(భైంసా):** ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేదం పాఠశాలల అధినేత శ్రీనివాస రెడ్డికి కర్ణాటక రాష్ట్రంలోని ఒక యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందజేశారు ఈ సందర్భంగా బుధవారం రోజు శ్రీనివాసరెడ్డి వరలక్ష్మీ దంపతులను ఆర్.ఎం.పి పి.ఎం.పి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ పటేల్ వేదం పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ లో డ్రైనేజ్ పనులు ప్రారంభం



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో గ్రామంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనుల లకు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగగే భోజన్న ప్రారంభించారు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి తో కలిసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బిజెపి పనిచేస్తుందని దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల సౌకర్యార్థం డ్రైనేజ్ నిర్మాణం పనులు చేపడుతున్నామని గ్రామంలో పలు అభివృద్ధి పనులు త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దడిగ ముత్యం, కొట్టల రమణారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ కట్ట నరేందర్ రెడ్డి,జడల భోజన్న, ఎస్ రాజు, గంటగారి రంగారెడ్డి, ఓమని జగ్గన్న,గొల్ల ఆనంద్,గ్రామ కమిటీ సభ్యులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహాసభలను జయప్రదం చేయండి




**వాస్తవ నేస్తం,వైరా:** హిందూత్వ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిల భారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని, దీనిలో మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థల ఐక్య మహాసభ ఒక ముందడుగు అని, భవిష్యత్తులో మరింత బలపడి ఒక శక్తివంతమైన ఎక్కువ కంపాటిగా ఆర్భవిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు అన్నారు. 2024మార్చి 3,4,5న ఖమ్మంలో జరిగే సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఆలిండియా యూనిటీ మహాసభలను,3నసా యంత్రం 3గంటలకు ప్రదర్శన, బహిరంగసభను, జయప్రదం చేయాలని కోరుతూ, వైరా లో విక్రమ్ భవన్ లో జనరల్ బాడీ పాశం అప్పారావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరా డటానికి దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైద్ధాంతిక,రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఇండియా మార్క్ నాజీ శక్తుల్ని తుత్తునియలు చేయడానికి ముందుకు రావాలని పాసిస్ట్ వ్యతిరేక వ్యతిరేక శక్తులకు, ప్రజలు ప్రజాస్వామ్య వాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీలైతే బిజెపి ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివారిని చేయడానికి పట్టుదలతో ఉన్నారో అటువంటి శక్తులను ఉద్యమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఐక్యం చేస్తుందని ఆయన అన్నారు. ఈ పోరాటాలు నయాబజార్ వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలతో విడదీయరాన్ని సంబంధాన్ని కలిగి ఉంటాయని ఈ పోరాటాల విజయాలే ప్రజాస్వామ్యత స్వతంత్ర సంపన్నవంతమైన సోషలిస్టు ఇండియాకు మార్గం సుగమం చేస్తాయని ఆయన పిలుపునిచ్చారు.డివిజన్ నాయకులు పాశం అప్పారావు, తడకమళ్ల సీతారాములు, అరునోదయ జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్, గుగులోత్ సుక్కో,నూణావత్ శ్రీను,మేడి కొండల్ రావు మాజీ సర్పంచ్ మత్రు,గోగుల వెంకన్న, ఎత్తర రమేష్, కోయడ లక్ష్మీ నారాయణ, బండి రామకృష్ణ, బల్లి కోటయ్య, సైదా, చిలుముల ఉపేందర్,కె వేణు బాబు, ముత్యాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- సూర్యాపేట జిల్లా కూలీల ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
- ముగ్గురు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు
- మోతె అండర్ పాస్ వద్ద ఘటన, మృతులంతా వృద్ధులే



**వాస్తవ నేస్తం,సూర్యపేట:** జిల్లాలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం-సూర్యాపేట 365 జాతీయ రహదారిపై బస్సు, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని ముగ్గురు ప్రయాణీకులు అక్కడిక్కడే మృతి చెందారు. మోతె గ్రామ అండర్ పాస్ క్రాస్ చేస్తుండగా ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు ఆటోని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మహిళలు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర డిపో నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు మోతే మండల కేంద్రంలో క్రాస్ చేస్తుండగా మునగాల మండలం రామసముద్ర గ్రామానికి చెందిన కూలీల ఆటో మోతే నుండి హుస్సేన్ బాద్ గ్రామానికి వెళ్తుండగా ఆటోను అటుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఆటోలో మొత్తం 12 మంది ఉన్నారు.కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వెంటనే సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రంధాలయాలు యువతకు దేవాలయాలు



**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుతున్న సేవలను కావలసిన సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయమును, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రంథాలయంలోని ఆచూకి విభాగం, సాధారణ విభాగం, వాగ్దేవి కళామందిరం ఆడిటోరియంలో చదువుకుంటున్న పాఠకుల దగ్గరికి వెళ్ళి పలకరించి వారు ఏ ఏ ఉద్యోగాలకు పోటీ పడుతున్నారో తెలుసుకున్నారు. చదువుతున్న పుస్తకాలు గ్రంథాలయం వారు సమకుర్చినవే అని పాఠకులు కలెక్టర్ కు తెలిపారు. పాఠకులు అక్షయ పాత్ర భోజనం గురించి అడగడం జరిగింది ఇందుకు వారు సానుకూలంగా స్పందించి త్వరితగతిన ఏర్పాటు చేయుటకు ఆదేశిస్తానని వారు హామీ ఇచ్చారు, పోటీ పరీక్షల పుస్తకాలు అవసరం మేరకు తెప్పియాలని గ్రంథాలయ సిబ్బందికి ఆదేశించారు, గ్రంథాలయ సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈరోజు గ్రంథాలయంలో ఎన్.సి.ఈ.ఆర్.టి. అరవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు 48 పుస్తకాలు తెప్పించడం జరిగిందని గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి తహసీల్దార్ దేవదాస్, జిల్లా గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..
స్థానిక వార్తలు



## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.78 శాతం హాజరు

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కాలేజీలలో సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) శ్రీతేజ ప్రయివేట్ కళాశాల లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం లో విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18780 మందికి గాను 17988 మంది పరీక్షలు హాజరయ్యారని, 792 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. ఈ రోజు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.78 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని, పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించామని, పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల విద్యార్థులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మొదటిరోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతిని ముగిసిందని తెలిపారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ తహశీల్దార్ దేవదాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత ఉన్నారు.

## శాంతినికేతన్ పాఠశాలలో సైన్స్ డే




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో బుధ వారము ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పరిశోధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలి పటేల్ అరవింద శ్రీ మాట్లాడుతూ.. సివి రామన్ రసాయన శాస్త్రంలో ఎన్నో ప్రయోగాలు చేసి విశ్వ విజేత సైంటిస్ట్ గా పేరుపొంది రసాయన విభాగంలో రామన్ ఎఫెక్ట్ ప్రయోగానికి నోబెల్ శాంతి బహుమతి రావడం ద్వారా ఈరోజును సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైన్స్ విభాగం పై మక్కువ పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి అని అన్నారు. విద్యార్థులు కూడా సైన్స్ పై మక్కువ పెంచుకొని భారతదేశానికి యువ సైంటిస్టులుగా ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదివి దేశానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ,జగదీష్ చంద్రబోస్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, చంద్రశేఖర్, సత్యేంద్రనాథ్ బోస్ ,విక్రమ్ సారాభాయ్, ప్రస్తుత యువర్ సైంటిస్టులను మరియు ఇస్రో చైర్మన్ సోమనాథ్ గారి లాంటి మహోన్నత సైంటిస్టులను వారి పేర్లు చెప్పి వారిని స్మరించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సైన్స్ ప్రయోగాలను తిలకించారు.

## డేంజర్‌లో అమ్మాయిలు...

## 27 జిల్లాల్లో మగపిల్లలే ఎక్కువ

**హైదరాబాద్ :** సమాజంలో భద్రత లేదు. చివరికి తల్లి కడుపులో కూడా రక్షణ లేదు. ఇలా అయితే ఆడపిల్లల పరిస్థితి ఏంటమ్మా.. కార్తికేయ సినిమాలో నిఖిల్ పలికిన డైలాగ్ ఇది. అచ్చం ఆ డైలాగ్ లాగే తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయి. వారసుడు, ఇంటికి రక్షకుడు, ఇంకా రకరకాల మెరిట్స్ తో మగ పిల్లలు మాత్రమే కావాలనుకునే తల్లిదండ్రుల వల్ల.. ఆడపిల్లలు పుట్టడం లేదు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో లింగ నిష్పత్తి వ్యత్యాసం ఆందోళనకర స్థాయికి చేరుతోంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో పిల్లల జననాల్లో 78% మగ పిల్లలు ఉండడం విశేషం. పెద్దపల్లి జిల్లాలో నమోదయిన జననాల్లో 69 శాతం అబ్బాయిలే పుట్టారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దర్జాగా జరుగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ వ్యత్యాసం ఇలాగే ఉంటే యువకులకు భవిష్యత్తులో పెళ్లిళ్లు అవడం కష్టమే.ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఈ -బర్త్ పోర్టల్ గణాంకాలు విడుదల చేసింది. ఈ ప్రకారం జనవరిలో జన్మించిన పిల్లల్లో 52 శాతం మగ పిల్లలే ఉన్నారు. గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా 9,986 జననాలు నమోదయ్యాయి. ఇందులో 5,181 మంది అబ్బాయిలు పుట్టారు. 4,805 మంది అమ్మాయిలు జన్మించారు. ఇంతటి వ్యత్యాసం సమాజానికి మంచిది కాదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సమాజంలో మగ పిల్లల సంఖ్య అధికంగా ఉంది. ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది. ఇటీవలి గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతి 1,000 మంది అబ్బాయిలకు 988 మంది అమ్మాయిలున్నారు.. దీనివల్ల చాలామంది యువకులకు పెళ్లిళ్లు జరగడం లేదు. దీంతో వారు పెళ్లి కానీ ప్రసాదుల్లాగానే మిగిలిపోతున్నారు.ప్రణాళిక సంఘం గణాంకాల ప్రకారం బాలల లింగ నిష్పత్తికి సంబంధించి వెయ్యి మంది బాలురకు 932 బాలికలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 1000 మంది పురుషులకు 999 మంది స్త్రీలు ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో వెయ్యి మంది పురుషలకు 970 మంది స్త్రీలున్నారు. ఇక వైద్య ఆరోగ్యశాఖ ఈ బర్త్ పోర్టల్ జనవరి లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నమోదైన జననాల ప్రకారం 78 శాతం మంది అబ్బాయిలే జన్మించారు. అత్యంత మారుమూల జిల్లా అయిన ములుగులో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. అక్కడ అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా జన్మించడం విశేషం. పెద్దపల్లి జిల్లాలో అబ్బాయిల జననాల రేటు ఎక్కువగా ఉంది.

# ఇక అన్నింటికి రేషన్ కార్డే




**హైదరాబాద్ :** తెలంగాణలో పథకాల జాతర మొదలవబోతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో గ్యారంటీలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరిని రెండు రోజులకే న రెండు గ్యారంటీల అమలు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. ఈ క్రమంలో మిగతా హామీలు కూడా వేగంగా అమలు చేస్తారని అంతా భావించారు.గ్యారంటీల అమలుకు ప్రభుత్వం అభయహస్తం పేరిట దరఖాస్తులు స్వీకరించింది. ఏయే పథకాలకు అర్హులు, ఏయే పథకాలు కావాలో దరఖాస్తు పెట్టుకోవాలని వారం రోజుల సమయం ఇచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన వచ్చింది. 1.20 కోట్ల వరకు దరఖాస్తులు వచ్చాయి. పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రూ.500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహలక్ష్మి, తదితర పథకాలకు దరఖాస్తులు వచ్చాయిఇక అభయహస్తం దరఖాస్తుల నుంచే రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు తప్పని సరి చేసింది. అయితే దీనిపై వ్యతిరేకత వచ్చింది. రేషన్ కార్డు తప్పనిసరి అయితే మొదట రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రేషన్‌కార్డు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. రేషన్ కారుడ్లు కావాల్సిన వారు దరఖాస్తుపై రేషన్ కార్డు కావాలని పేర్కొనాలని సూచించింది.దరఖాస్తులు స్వీకరించి నెల దాటినా పథకాల అమలు ప్రారంభించకపోవడంతో ప్రతిపక్షాలు నిలదీయడం ప్రారంభించాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ సాకుగా చూపి గ్యారంటీలు అమలు చేయకుండా తప్పించుకోవాలని రేవంత్ సర్కార్ చూస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ మరో రెండు గ్యారంటీల అమలుకు కసరత్తు మొదలు పెట్టింది.ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు ఈ రెండు పథకాలను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అయితే ఇక్కడే ప్రభుత్వం ట్విస్టు ఇచ్చింది. ఈ రెండు హామీలకు రేషన్ కార్డు తప్పనిసరి చేసింది. రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ అందిస్తామని ప్రకటించింది.తర్వాత అమలు చేసే పథకాలకు కూడా రేషన్ కార్డు తప్పనిసరి చేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, పింఛన్, విద్యార్థులకు రుణ భరోసా కార్డులు, విద్యార్థినులకు స్కూటీలు తదితర పథకాలకు కూడా రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకుంటారని అధికారులే చెబుతున్నారు.అసలు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పథకాలు అమలు చేయడంతో దాదాపుగా 20 లక్షల మంది నష్టపోతున్నారు. అర్హత ఉన్నా రేషన్ కార్డు లేని కారణంగానే వీరు పథకాలకు దూరం అవుతున్నట్లు అధికారులే పేర్కొంటున్నారు. అభయహస్తం దరఖాస్తుల్లో రేషన్ కార్డు కోసమే 20 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో మొదట రేవంత్ సర్కార్ రేషన్ కార్డులు ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు. రేషన్ కార్డులు జారీ చేయకుండా అన్ని పథకాలకు రేషన్ కార్డును ప్రమాణికంగా పెట్టడంపై మండిపడుతున్నారు.

# నాగర్ కర్నూలు ఎంపీ జంపేనా






**మహబూబ్‌నగర్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్... ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తూ... కేడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే అధికారం కోల్పోయిన నేపథ్యంలో.... వచ్చే పార్లమెంట్ ఎన్నికలు అత్యంత సవాల్ గా మరాయి. ఈ క్రమంలో.... బలమైన అభ్యర్థులను బరిలో ఉంచి మెజార్టీ ఎంపీ సీట్లను గెలుచుకోవాలని భావిస్తోంది. గత తప్పిదాలను పునరావృతం కాకుండా.... జాగ్రత్తలు తీసు కోవాలని చూస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి సిట్టింగ్ ఎంపీ దూరంగా ఉన్నారు. దీంతో ఆయన దారెటు..? అన్న చర్చ మొదలైంది. పోతుగంటి రాములు?. బీఆర్ఎస్ పార్టీ ఎంపీ. ప్రస్తుతం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో టీడీపీలో ఉన్న ఆయన? ఆ తర్వతా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆయన కుమారుడైన భరత్ కల్వకుర్తి జడ్పీటీసీగా కూడా ఉన్నారు. అప్పట్లో ఆయన కుమారుడు భరత్ ను జెడ్పీ ఛైర్మన్ గా చేసేందుకు కూడా పావులు కదిపారు రాములు. కానీ పార్టీలోని పలువురు నేతల నుంచి అభ్యంతరాలు రావటంతో?. సీన్ మారిపోయింది. అప్పట్నుంచి అసంతృప్తిగానే ఉన్నారు రాములు. దీనికితోడు గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తన కుమారుడిని అచ్చంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయించేందుకు కూడా ప్రయత్నాలు చేసినప్పటికీ?. అధినాయకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బాల్ రాజుకే సీటు ఖరారు చేసింది. దీంతో పార్టీ తీరుపై తీవ్రమైన అంసతృప్తితో ఉన్న రాములు?. పార్టీకి దూరంగా ఉంటున్నారు. త్వరలోనే ఆయన పార్టీ మారే అవకాశం ఉందన్న చర్చ కూడా జోరుగా జరుగుతుంది. ఎంపీ రాములు? బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరుతారనే చర్చ వినిపిస్తోంది. ఇప్పటికే మందా జగన్నాథం కూడా బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఆయన నాగర్ కర్నూలు ఎంపీ టికెట్ ను ఆశిస్తున్నారు. రాములు కూడా టికెట్ ఖరారుపైనే ఆశలు పెట్టుకున్నారని? మరోసారి బరిలో ఉండాలని చూస్తున్నారని సమాచారం. కానీ కాంగ్రెస్ లో మల్లు రవి, జగన్నాథం, సంపత్ కుమార్ రేసులో ఉన్నారు. తీవ్రమైన పోటీ నేపథ్యంలో? రాములుకు టికెట్ దక్కకపోవచ్చున్న చర్చ కూడా ఓ సైడ్ నుంచి వినిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో?. రాములు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నార నేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది.

# కొండెక్కిన కోడి



**ఖమ్మం :** చికెన్ ధర చుక్కల్లోకి ఎక్కి కూర్చుంది. వారంతో సంబంధం లేకుండా నోరూరినప్పుడల్లా చికెన్ షాపుకి పరుగులు తీసే మాంసాహార ప్రియులు ఇప్పుడు కాస్త వెనకడుగు వేయాల్సి వస్తోంది. జేబు తడిమి చూసుకుని ఒకింత ఆలోచించాల్సి వస్తోంది. ఓపక్క ఏపీలో బర్డ్ ఫ్లూ ప్రభావంతో కోళ్లు చనిపోతున్న పరిస్థితి నెలకొనగా తెలంగాణలో ఉత్పత్తి తగ్గిన నేపథ్యంలో చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. గడిచిన కొద్ది రోజులుగా కోడి ధర అంతకంతకూ కొండెక్కుతోంది. చికెన్ రేటు అమాంతం పెరగడంతో మాంసహార ప్రియులు గగ్గోలుపెడుతున్నారు. ఓ వైపు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, మరోవైపు కోళ్ల సరఫరా తగ్గడంతో ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకుంటున్నాయి. ఫలితంగా చికెన్ ధర తగ్గుముఖం పట్టే ప్రసక్తే లేకుండా పెరిగిపోతోంది. ఇక తప్పేదీలేదనుకున్న మాంసాహార ప్రియులు కొనుగోలు చేస్తుంటే కోడి ధరలు చూసి సామన్యుడు మాత్రం బెంబేలెత్తిపో తున్నాడు. చికెన్ తినే కోరికను వాయిదా వేసుకుంటున్నాడు. తాజాగా ఒక్క రోజులోనే చికెన్ ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకోవడం గమనార్హం.బుధ, గురు వారాల్లో రూ.150 నుంచి 200 ఉన్న కిలో లైవ్ కోడి.. ఆది, సోమ వారాల్లో అమాంతం పెరిగిపోయింది. కోళ్ల సరఫరా తగ్గడంతో వ్యాపారులు ధరలు పెంచేశారు. వినియోగ దారుల అవసరం మేరకు ఉత్పత్తి లేకపోవడంతో కోడి మాంసం ధరలు కొండెక్కాయి. ప్రస్తుతం స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.300పైనే ఉంది. స్కిన్ తో అయితే రూ.260 అమ్ముతున్నారు. ఇక బోన్ లెస్ చికెన్ రికార్డు స్థాయిలో కిలోకు రూ.500 కు పైగా అమ్ముతున్నారు. ఈ ధరల్లో ప్రాంతాల వారీగా హెచ్చుతగ్గులు కనిపించడం సర్వసాధారణంగా మారింది. కొన్ని చోట్ల వ్యాపారులు సిండికేట్ గా మారి ఇష్టారీతిన ధరలను నిర్ణయిం చేస్తున్నారు. ఓవైపు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, మరోవైపు ఎండల తీవ్రత ఎక్కువైతే చికెన్ ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు చెబుతు న్నారు. ఆదివారం వస్తే చాలు గ్రేటర్ హైదరాబాద్ వాసులకు ముక్కలేకపోతే ముద్ద దిగదు. ఆదివారం సుమారు 12 లక్షల కిలోలు, మిగిలిన రోజుల్లో సుమారు 7 లక్షల వరకు చికెన్ విక్రయాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఇదిలా ఉండగా తాజాగా ధరల పెరుగుదలతో విక్రయాలు తగ్గుముఖం పట్టాయని వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ ధరలు అధికంగా ఉండటంతో మాంసం ప్రియులు చేపల వైపు మొగ్గు చూపుతున్నారు.

# వాటిపై నాకు అవగాహన శూన్యం



'నా కెరీర్‌లో 'ఆర్టికల్ 370' ఓ మరపురాని అనుభూతిని ఇచ్చిన సినిమా' అంటున్నారు ప్రియమణి. యామీ గౌతమ్‌తో కలిసి ఆమె నటించిన 'ఆర్టికల్ 370' చిత్రం ఈ నెల 23న విడుదలైంది. ప్రేక్షకుల్లో స్పందన కూడా బాగానే ఉందని టాక్. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ప్రియమణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నాకు చట్టం గురించి కానీ, రాజ్యాంగంలోని అంశాల గురించి కానీ అవగాహన శూన్యం. ఈ సినిమా ఆఫర్ రాగానే అసలు 'ఆర్టికల్ 370' అంటే ఏంటో తెలుసుకోవాలని ఒప్పుకున్నాను. కథ విన్న తర్వాత ఇందులో భాగం అయినందుకు సంతోషం అనిపించింది. ఎందుకంటే ఇది కల్పిత కథ కాదు. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన కథ. ఈ సినిమా చేసినందుకు కొన్ని అంశాలపై నాకు అవగాహన కుదిరింది. అలాగే ఆడియన్స్‌కి కూడా పలు అంశాలపై అవగాహన పెంచే సినిమా ఇది' అని చెప్పారు ప్రియమణి. ఇంకా మాట్లాడుతూ 'నాకు నచ్చిన యాక్ట్రస్‌లో యామి గౌతమ్ ఒకరు. తను పక్కింటి అమ్మాయిలా కనిపించే పాత్రలే ఎక్కువ చేసింది. ఈ సినిమా ఆమెలోని మరో కోణం. ఈ పాత్ర కోసం చాలా కష్టపడింది యామి. తనతో స్క్రీన్ షేర్ చేసుకున్నందుకు ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి.

# 'పుష్ప ది రూల్'.. ఆ ఒక్క ఎపిసోడ్ కోసం రూ. 50 కోట్లు!



ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.

# అది నన్ను క్రూరంగా మార్చింది



మూవీ మొఘల్ రామానాయుడు వారసుడిగా వెంకటేష్ ఎంట్రీ ఇచ్చారు. ఆయన హీరోగా కొనసాగుతున్న సమయంలో నిర్మాతగా మారారు ఆయన సోదరుడు సురేష్ బాబు. ఇక సురేష్ బాబు నిర్మాతగా కొనసాగుతున్న సమయంలో ఆయన పెద్ద కుమారుడు రానా లీడర్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఆరడుగుల కటౌట్ మంచి ఆంగికం ఉండడంతో ఆయనకు త్వరగానే టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. అయితే అనారోగ్య కారణాలతో గత కొన్నాళ్ల నుంచి నటుడిగా సినీ పరిశ్రమకు దూరంగా ఉంటున్నారు రానా. అయినా సరే ఒకపక్క నిర్మాణాలు చేస్తూ మరోపక్క విఎఫ్ఎక్స్ కంపెనీ నడుపుతూ సినీ రంగానికి చెందిన పనే చేస్తూ వస్తున్నాడు. తాజాగా ఆయన గురుగావ్ లో జరిగిన సినాప్స్ 20 24 అనే ఈవెంట్లో తన అనారోగ్యం గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తనకు చిన్నతనంలోనే కార్నియా మార్పిడి జరిగిందని, ఇక కొన్నాళ్ల క్రితం కిడ్నీ మార్పిడి జరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. ఇక అన్ని వైద్యాల కంటే ప్రకృతి వైద్యం మెరుగైనదని తనకు గతంలో తీవ్ర అనారోగ్యం ఎదురైనప్పుడు ప్రకృతి వైద్యమే తన కాపాడిందని ఆయన చెప్పుకొచ్చారు. ఇక బాహుబలి కంటే ముందు అనారోగ్యం కారణంగా తాను కొంత మౌనంగా-క్రూరంగా మారిన ఫీలింగ్ కలిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే తాను అలా మారడం చూసి కొంతమంది బాహుబలి సినిమాలో పాత్ర కోసం అలా మారానని అనుకున్నారు, మరికొందరు అనారోగ్యంతో ఉన్నానేమో అని అడిగేవారు. కానీ నేను వారికి అప్పుడు సమాధానం చెప్పలేదు అని రానా చెప్పుకొచ్చారు. ఇక ఎవరైనా తన అనారోగ్యం గురించి అడిగే ముందు కిడ్నీ లేదా కన్ను దానం చేస్తే తప్ప దాని గురించి అడగవద్దు అని చెప్పానని ఎందుకంటే ఆ సమయంలో తాను చేస్తున్నది తనకే నచ్చలేదని రానా చెప్పుకొచ్చారు.

# మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లతో వస్తున్న 'జై భోలో తెలంగాణ' దర్శకుడు



టాలీవుడ్ దర్శకుడు ఎన్. శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'ఎన్‌కౌంటర్, 'శ్రీరాములయ్య', 'జయం మనదేరా', 'ఆయుధం', 'భద్రాచలం', జై భోలో తెలంగాణ' వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించి మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే చాలా రోజుల తర్వాత ఎన్.శంకర్ వెబ్ సిరీస్‌లతో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో' బ్యానర్‌లో ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్‌సిరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు, ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో కలపబడటం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు.. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరఫున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలంతో పాటు, ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన పోరాటాల కొనసాగింపుగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యంలో జరిగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో జరిగిన ఆటుపోట్లు గురించి.. ప్రజల కోణంలో అర్థవంతంగా, చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. దీనికి సంబంధించిన షూటింగ్ పనులు అక్టోబర్ నుంచి మొదలవుతుంది. మహాత్మ జ్యోతీరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణలు (ఆయన బయోగ్రఫీ కాదు) పేదలకు, మహిళలకు విద్యను భోదించటం కోసం, తన సతీమణి సావిత్రిబాయి గారి ద్వారా తన సంకల్పానికి శ్రీకారం చుట్టి, ఆనాటి దురాచారాల పట్ల తిరుగుబాటు చేసిన క్రమంలో, ఆయన ఎదుర్కొన్న సమస్యలు, అవమానాలు, త్యాగాలు, ఆయన చేసిన భోదన కథాంశంగా రెండవ వెబ్ సిరీస్ తెరకెక్కనుంది. ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ బయోగ్రఫీ కాదు. ఆయన ఈ దేశానికి , అట్టడుగు ప్రజలకు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలను, తన ధృడ సంకల్పం, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మధ్య జరిగిని సంఘర్షణలు ఇతి వృత్తంగా మూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతుంది. మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ల వెబ్ సిరీస్‌లు వారి బయోగ్రఫీలు కాదు. వారి జీవితాల్లో జరిగిన సంఘటనలు, ప్రజల పట్ల వాళ్లకున్న కమిట్‌మెంట్, సమాజంలో సమానతల కోసం వారు చేసిన నిజాయితీ పోరాటం, వారి నిజ జీవితంలో జరిగిన సంఘర్షణలు, అవమానాలు, గౌరవాలు, ఇలా అన్ని ఈ తరం వారికి తెలియజెప్పాలనే లక్ష్యంతో ఈ వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాం. ఈ మూడు వెబ్‌సిరీస్‌లను కూడా పూర్తి ఆసక్తికరంగా వుండే విధంగా హిందీ, తెలుగు భాషల్లో నిర్మిస్తాం. మూడు సంవత్సరాల నుండి మా టీమ్‌తో కలిసి ఈ కథలపై వర్క్ చేస్తున్నాం. పూర్తి వివరాలతో త్వరలో మీ ముందుకు వస్తాం అని చెప్పుకొచ్చారు డైరెక్టర్ ఎన్. శంకర్.

# పెళ్లికి సిద్ధమైన సుందరి



ఇప్పుడు ఇండియన్ సినీ పరిశ్రమలో పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఆసక్తికరంగా హిందీ మొదలు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలకు చెందిన అనేక మంది నటీనటులు పెళ్లిళ్ల బాట పడుతున్నారు. ముఖ్యంగా ఈ మధ్యనే తెలుగు హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కూడా తన ప్రియుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. ఇక దిల్ రాజు తమ్ముడు కొడుకు ఆశిష్ రెడ్డి వివాహం జరుగగా హైదరాబాద్ లో గ్రాండ్ రిసెప్షన్ కూడా జరిగింది. ఇప్పుడు తాజాగా సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను కూడా పెళ్లికి రెడీ అవుతోంది. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఈ భామ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా కెరియర్ ప్రారంభించింది. నటన మీద మక్కువతో తెలుగు సినీ పరిశ్రమకు వచ్చి మొదటి సినిమాగా ఝుమ్మంది నాదం అనే సినిమా చేసింది. ఆ సినిమా పెద్దగా హిట్ అవ్వకపోయినా ఆమెకు మాత్రం వరుస అవకాశాలు దక్కాయి. ఇక ఇప్పుడు ఇక్కడ అవకాశాలు కరువవ్వడంతో బాలీవుడ్ వెళ్ళిపోయిన ఆమె అక్కడ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో కూడా భాగమవుతోంది. ఇప్పుడు తాజాగా అమ్ముతున్న సమాచారం మేరకు తాప్సీ పన్ను డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియస్ బోను పెళ్లాడనున్నారు. వీరిద్దరూ పదేళ్లుగా రిలేషన్ షిప్ లో ఉన్నారని ఇటీవల ఆమె అధికారికంగా వెల్లడించింది. అంతకుముందు వీరికి సంబంధించిన ఒక్క వార్త కూడా బయటికి రాకుండా చాలా జాగ్రత్తగా తీసుకున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ మధ్యకాలంలో సినీ తారల వెడ్డింగ్ డెస్టినేషన్ గా మారిపోయిన ఉదయ్ పూర్ వేదికగా వీరి వివాహం జరుగనుంది. అయితే ఈ శుభకార్యానికి కుటుంబ సభ్యులు, బంధువులు మాత్రమే హాజరవుతారని, సినీ తారలు ఎవరూ హాజరుకావడం లేదని పూర్తిస్థాయి ప్రైవేట్ ఈవెంట్ గా ఈ వివాహాన్ని వారు చేసుకోబోతున్నారని తెలుస్తోంది. సిక్కు, క్రైస్తవ పద్ధతుల్లో వీరి వివాహం త్వరలోనే జరగనుందని వార్తలు వస్తున్నాయి కానీ అందులో నిజా నిజాలు ఎంతవరకు ఉన్నాయనేది వారి వివాహం జరిగినప్పుడే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com